# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**కలెక్టర్ సిక్తాపట్నాయక్**




16లో..

*ప్రభాతవార్త- సుబేదారి:*

ఈ నెల 30వ తేదిన జరుగనున్న ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును తప్పకుండా వేయాలని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ అదాలత్ సమీపంలోని జిల్లా కోర్టులో కోర్టు ఉద్యోగులు, బార్ అసోసియేషన్ సభ్యులకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై శనివారం




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 26, నవంబర్ 2023 16 పేజీలు




వివరాలు 2లో..

- దయన్న గెలుపుకు నోట్ల కట్టలు అడ్డుకోలేవు
- ఆంధ్రోళ్లు పెట్టిన కష్టాలు చాలు.. కొత్తగా కర్ణాటక కష్టాలు వద్దు...
- పాలకుర్తి రోడ్‌షోలో మంత్రి హరీష్‌రావు

# రాష్ట్రంలో రెపరెపలాడనున్న గులాబి జెండా

- రైతన్నల పాలిట పెన్నిధి బిఆర్ఎస్ ప్రభుత్వం
- ఆపద్బాంధవుడు మంత్రి ఎర్రబెల్లిని అధిక మెజార్టీతో గెలిపించండి
- 24గంటల కరెంటు కావాలా... ఒక గంట కాంగ్రెస్ కావాలా..?

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

**బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్రష ముఖ్యమంత్రి కేసిఆర్ రైతన్నల పాలిట పెన్నిధి అని తెలంగాణ రాష్ట్రషంలో ముచ్చటగా మూడోసారి గులాబి జెండా అధిక మెజార్టీలతో రెపరెపలాడటం ఖాయమని మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం పాలకుర్తి రోడ్ షోలో మంత్రి ఎర్రబెల్లికి మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో దయాకర్‌రావు మాట్లాడుతూ ఆపదలో అండగా ఉండే దయాకర్‌రావు గెలవాలా? ఓట్ల ముంచట నోట్ల కట్టలు పట్టుకొచ్చే ఎన్ఆర్ఐ కావాలా అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అమెరికాలో విల్లాలుగా గిఫ్ట్‌గా ఇచ్చి టిక్కెట్లు కొన్నారని కాంగ్రెసోళ్లు అంటున్నారు. కాంగ్రెస్ వాళ్లు లీడర్లను కొంటారు కానీ ప్రజలను కొనలేరన్నారు.**

దయన్న గెలుపును నోట్ల కట్టులు అడ్డుకోవేలవన్నారు. కర్ణాటకాలో ఐదు గ్యారంటీలు ఉని చెప్పి ఉన్న గోసి ఊడపీకింద్రన్నారు. నమ్మితే మోసపోతం, పాపమంటే గోపడుతామన్నారు. కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా అన్నారు. కాంగ్రెస్‌చేతిలో రాష్ట్రాన్ని పెట్టి రిస్క్ తీసుకుందామా అన్నారు. గిరిజనులకు శుభవార్త ఈ సారి దయాకర్ అన్నను అందరికి గిరిజన బందును అందజేస్తామన్నారు. దయాకర్‌రావు మంచి గుణమున్న వ్యక్తి ఆపద వచ్చినప్పుడు సాయం చేసే మనిషన్నాడు. కాంగ్రెసోళ్ల నోట్లకట్టలతో విమానం దిగగానే చూసి ఆగం కాకండన్నారు. దయన్నను గెలిపించి ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం. పాలకుర్తి పవర్‌ఫుల్‌గా ఉండాలంటే దయన్నను గెలిపించాలన్నారు. ప్రియాంకా సొంత రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌లో 403 నియోజకవర్గాలు ఉంటే కేవలం రెండు మాత్రమే గెలిచింది కాంగ్రెస్ అన్నారు. అక్కడ ఎన్నికల ఇంచార్జి ప్రియాంక గాంధీనే ఈమెను సొంత ప్రజలు ఓడించింద్రు, ఇక్కడికి వచ్చి చెప్పే ఓటు వేస్తామా అన్నారు. కాంగ్రెస్ వస్తే కరువు వస్తది. మనింటి పార్టీ మన కేసిఆర్‌ను గెలిపించుకుందామన్నారు.

# బూటకపు ఎన్నికలను... బహిష్కరించండి



వివరాలు 2లో..

- బీఆర్ఎస్‌కు మావోయిస్టు పార్టీ మద్దతు అని ప్రచారం పచ్చి అబద్ధం
- మావోయిస్టు పార్టీ కార్యదర్శి వెంకటేష్

*ములుగు ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) సాధారణంగా పార్లమెంట్ వ్యవస్థలో భాగంగా జరుగుతున్న బూటకపు ఎన్నికలను బహిష్కరిస్తుందనే మా పార్టీ విధానం తెలిసిందేనని, అందులో భాగంగానే తెలంగాణలో బూటకపు ఎన్నికలను బహిష్కరించండి అని, బ్రాహ్మణీయ హిందుత్వ బీజేపీకి, అవకాశ వాద బీఆర్ఎస్‌ను తరమండి, ప్రతి పక్ష పార్టీలను నిలదీయండి అని పలు పత్రిక ప్రకటనలు విడుదల చేసిన విషయం విధితమేనని జేఎండబ్ల్యూపీ డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు శనివారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టులు పార్టీ పీడిత ప్రజల కోసం పనిచేస్తుందని, కాని కొంత మంది బీఆర్ఎస్ లీడర్‌లు, మాజీ మావోయిస్టులు ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మావోయిస్టులు మద్దతు పలుకుతున్నారని ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని పిలుపునిచ్చారు. మేము ఏ అభ్యర్థికి, ఏ పార్టీకి మద్దతు తెలుపలేదని, మేము ఈ బూటకపు ఎన్నికలను బహిష్కరించండి అనే పిలుపు పత్రికలకు లేఖలు విడుదల చేసిన విషయం గమనించాలని కోరారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

8లో..



**ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అజయ్ నాయక్, దీపక్ మిశ్రా ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి**

*ములుగు, ప్రభాతవార్త :*

అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల ప్రత్యేక సాధారణ పరిశీలకులు అజయ్ నాయక్, పోలీస్ ప్రత్యేక పరిశీలకులు దీపక్ మిశ్రాలు సూచించారు. కలెక్టర్ చాంబర్‌లో ప్రత్యేక సాధారణ పరిశీలకులు అజయ్ నాయక్,

# కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి



9 పేజీలో...

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య
- ఆర్ఐలతో కలిసి ఎన్నికల అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త*

డిసెంబర్ 3న జరిగే ఎన్నికల కౌటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి

# రాష్ట్రంలో రెపరెపలాడనున్న గులాబి జెండా

**మొదటి పేజి తరువాయి :**

**కాంగ్రెస్‌ను నమ్మితే కన్నీటి కష్టాలే: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు...**

కాంగ్రెసోళ్ల మాయమాటలకు మోసపోతే ఐదేళ్ల కన్నీటి కష్టాలు తప్పవని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని దేవరుప్పుల మండలం కడికెండి, ధర్మ పురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లకోసారి గ్రామాలకు వచ్చిపోయేవాళ్లు ఎన్నికల టూరిస్టులు. ఏం చేస్తారో చెప్పకుండా మయామాటలు చెప్పి మోసం చేస్తున్నారు. ప్రజలను రెచ్చగొట్టి డబ్బులతో ఓట్లు కొనవచ్చని కలలు కంటున్నారన్నారు. అలాంటి వారిని నమ్మితే మోసపోతారు జాగ్రత్త అంటూ బిఆర్ఎస్ అభ్యర్థి దయాకర్‌రావు ప్రజలకు





పిలుపునిచ్చారు. తానొక్కటే అడుగుతున్నాని ప్రతి రోజు ప్రజల మధ్య ఉంటూ పనిచేసే నాయకులు కావాలా? లేక ఎన్నికలు అయిపోగానే వెళ్లిపోయి మళ్లీ ఎన్నికల ముందు వచ్చే నాయకులు కావాలా.. మీరే ఆలోచించుకోవాలని సూచించారు. తనను ఆరు సార్లు కాంగ్రెస్, తెరాస ఉధృతిలోనూ ఒక సారి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వరంగల్‌కి వచ్చి అడ్డ వేసినా ఎంపీగా గెలిపించారని ఎందుకంటే మీ ధయన్న మీద మీకున్న అభిమానమని, ఏ అవినీతి చయడమే నమ్మకమని వారికి గుర్తు చేశారు. కేసిఆర్ వచ్చాకనే 24గంటల కరెంటు, రైతుబంధు, రైతుబీమా, కళ్యాలక్ష్మి, కేసిఆర్ కిట్టు, ఆసరా ఫించన్లు, వంటి సంక్షేమ పథకాలు అమలవుతాయని తెలి పారు. ఇన్ని సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నా పట్టింపులేని ప్రతి పక్షాలు ఇక్కడ ఏవేవో పనులు కావట్లేదని అభద్దాలు ప్రచారం చేస్తు న్నారని ప్రతిపక్షాలపై మండిపడ్డారు. దొడ్డి కొమురయ్య, నల్ల నర్సింహులు, సంతోష్‌రెడ్డి లాంటి పోరాట యోధులు పుట్టిన ఈ ప్రాంతంలో మంచినే గెలిపించుకోవాలని, కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మన కేసిఆర్ ప్రభుత్వాన్నే ఎంచుకోవాలని ఆయన హాజరైన ప్రజలకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ప్రజలు మంత్రి, ఎమ్మెల్యే అని కాకుండా అన్న అని పేరు పెట్టి పెటిచేది





ఇద్దరే ఇద్దరినని హరీష్‌రావును, మీ దయన్ననన్నారు. మీ అందరి గుండెల్లో దయన్న ఉన్నాడన్నారు. ఎవరెవరో కాంగ్రెస్ వాళ్లలాగ మధ్యలో బ్రోకం ౼లను పెట్టుకొని నా గురించి చెప్పిచ్చుకోవాల్సిన అవసరం నాకు లేదు. నేను నియోజకవర్గ ప్రజలకు తెరిచిన పుస్తకం లాంటి వాడిని, నా మంచితనం మీకు తెలుసన్నారు. కాబట్టే మీరు 15 ఏళ్లుగా నన్ను కాపాడు కుంటానన్నారు. గ్రామాలను బాగుచేసుకున్నాం. వాడలను బాగు చేసుకున్నాం, ఇక ప్రతి ఇంటిని అభివృద్ధి చేయాల్సిన సమయం వచ్చింది. అదుకు నేను ఇల్లు లేని వారికి ఇల్లు కట్టించి చదువుకున్న వాళ్లకు వారి వారి స్కిల్స్‌కి తగ్గట్టుగా ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. ఇక్కడున్న హరీష్‌రావు ఒక్కటే కోరుకున్నానన్నారు. పాలకుర్తిని రెవెన్యూ డివిజన్ చేసి తొర్రూరులో ఇంజనీరింగ్ కాలేజ్, తొర్రూరులో సబ్ రిజిస్టర్ ఆఫీసు పెట్టాలని కోరుకుంటునానన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఈ సారి ఓటు అడగానికి వస్తే 60 ఏండ్లలో మీరు ఏం చేశారని నిలదీయాలన్నారు. ఈ ప్రచారానికి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు ఆయన సతీమణి ఉషాదయాకర్‌రావు, ఎర్రంరెడ్డి, తిరుపతిరెడ్డి, బారాసా పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు కార్డు వెంట ఉండాలి

**ప్రజా ప్రతినిధులు ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలు తప్పక పాటించాలి**

**వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య**

*పోచమ్మ మైదాన్, నవంబర్ 25, ప్రభాతవార్త*

వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఈనెల 28న సాయంత్రం 5 గంటలలోగా ప్రచారాలు నిలిపేయాలని, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ, ఓటర్ స్లిప్పులు, పోలింగ్ డే రోజు 90 నిమిషాల ముందు మార్క్ పోల్ నిర్వహణ, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు స్వేచ్ఛాయుత, ప్రశాంత, పారదర్శక వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఎన్నికల సంఘం నిబంధ నలకు లోబడి రోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల లోగా ప్రచారం చేసుకో



వాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈనెల 28న సాయంత్రం ఐదు గంటల లోపు ప్రచారాలు నిలిపేయాలని చెప్పారు.

**ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్98 శాతం పంపిణీ**

జిల్లాలో 7,56,012 మంది ఓటర్లకు పూర్తిస్థాయిలో బిఎల్ఓల ద్వారా ఓటర్ ఇన్ఫర్మేషన్ సమాచార స్లిప్స్98 శాతం పంపిణీ చేశామని వివరించారు. పోలింగ్ డే రోజున పోలింగ్ ప్రారంభానికి ముందు మార్క్ పోల్ నిర్వహించాలని మార్క్ పోల్ నిర్వహణ అనంతరం ఎలక్షన్ ఏజెంట్ల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల సీల్ చేసే వరకు తప్పనిసరిగా ఉండాలని వెల్లడించారు. ఈవిఎం మిషన్స్ పోలింగ్ డే రోజున పొరపాటున మరమ్మ తులకు గురి అయిన పక్షంలో పోలింగ్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా రిజర్వ్‌డ్‌లో ఉన్న ఈవిఎంలతో పోలింగ్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**ఓటుకు గుర్తింపు కార్డు తప్పని సరి**

ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి ఓటరు వెంట ఉండాలని చెప్పారు. ఓటరు తప్పని సరిగా ఫొటోతో కూడిన గుర్తింపు పత్రం ఉండాల్సిందేనని లేకుంటే ఓటు వేయ డానికి ఎన్నికల అధికారులు అనుమతించరని చెప్పారు. అనుమతించిన పత్రాల గురించి వివరిస్తూ ఓటరు ఫొటో గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్‌కార్డు, ఫొటోతో కూడిన బ్యాంక్, తపాలా ఖాతా పుస్తకం, డ్రైవింగ్ లైసెన్సు, పాన్‌కార్డు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసే ఆరోగ్యబీమా స్మార్టు కార్డు, ఎన్‌పిఆర్ కింద ఆర్టీఐ జారీ చేసిన స్మార్ట కార్డు, భారతీయ పాస్‌పోర్టు, ఫొటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జారీ చేసే ఫొటోలతో కూడిన గుర్తింపు కార్డు, ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసే అధికారిక గుర్తింపు కార్డు, ప్రత్యేక వైకల్యం కలిగిన దివ్యాంగులకు కేంద్ర న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసే యూనిక్ డిజిటల్ గుర్తింపు కార్డులని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు ఎన్నికలను బహిష్కరించండి

**మొదటి పేజి తరువాయి :**



బూర్జువ పార్టీలు, వ్యక్తులు, ప్రజలను మోసం చేయడానికి మావోయిస్టు కమిటీతో మాట్లాడుకున్నామంటూ మాపై తప్పుడు చేస్తున్నారని, ఆ ప్రచారాన్ని ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని, మాపై తప్పుడు ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ లీడర్లు, మాజీ మావోయిస్టులు, వ్యక్తులు ఎవ్వరూ చెప్పినా ప్రజల్లో బహిర్గత పరుస్తామని ఆ లేఖ ద్వారా హెచ్చరించారు.

## కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణ ఆగమే

**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

*సంగెం, ప్రభాతవార్త*



కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణ ఆగమే అని ప్రస్తుత ఎమ్మెల్యే పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. రాష్టంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగెం మండల పరిధిలోని రాంచంద్రపురం, లోహిత, కాట్రపల్లి, కాపులకనపర్తి, వెంకటాపూర్, గవిచర్ల గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రోడ్ షో ప్రచారం నిర్వహిస్తూ క్రమంలో మహిళలు బోనాలతో కోలటాల నృత్యాలతో భారీ సంఖ్యలో హజరై ఆయన వెంట కదిలారు. ఆయా గ్రామాల్లో ముఖ్య కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో ఈ సమావేశాలకు భారీ సంఖ్యలో హాజరైన ప్రజలను ఉద్దేశించి ధర్మారెడ్డి మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ దేశంలోనే తెలంగాణను సస్యశ్యామలంగా మారుస్తున్న తరుణంలో ఇది వరకే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్‌ను మళ్లీ ఇని ఎండ్లకు ఎండిపోయిన ముళ్ల మొదుకు మళ్లీ నీరు పోస్తే అది చిగురించి మళ్లీ ప్రజలకు దాని ముళ్ల ద్వారా హానికలిగిస్తుందని అలాంటి హాని కలిగించే కాంగ్రెస్‌కు ఓటు వేసి అధికారం కల్పిస్తే ఎండిన మొదువలే రాష్ట ప్రజలు కూడా హరిగోస పడవల్సి వస్తుందని ఓటర్స్‌కు చక్కగా వివరించారు. కాంగ్రెస్ వాళ్లు ఒక్క చాన్స్ ఇవ్వండని అంటూ బోకస్ మాటలు చెప్పుతూ అధికారం కోసం అర్రులు చాచుతూ వారి మాయ మాటలతో ప్రజలను మసి పూసి మారెడు కాయ చేయాలని చూస్తున్నారని అలాంటి పార్టీ నాయకులకు ఓటు వేయవద్దని వారు గ్రామాల్లోకి వస్తే నిగ్గతీయాలని అన్నారు. మరోకసారి నాకు అధికారం ఇస్తే సంగెం మండలాన్ని జిల్లాలోనే మోడల్ మండలంగా తీర్చిదిద్దుతానని ఈ మండలానికి అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందు ఉంచుతానని అన్నారు. ఒక రామచంద్రపురం గ్రామంలోనే దాదాపు యాభై మూడు కోట్లతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. ఈ గ్రామంతో పాటు మండల పరిధిలో అన్ని గ్రామాలలో అధిక నిధులు తెచ్చి ఆదర్శ గ్రామాంగా తీర్చి దిద్దుతానని అన్నారు. రాబోయే రోజుల్లో ఎన్నికల అనంతరం ఆసరా పెన్షన్ ద్వారా అత్తకు 5000రూ॥, కోడళ్ళకి సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా 3000 ఇస్తామని మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపట్టగానే ఒకే ఇంటిలో అత్త, కోడళ్లకు మొత్తం కలిపి 8000రూ॥ వస్తాయని తెలిపారు. పట్టణాల కంటే పల్లెలు పురోభివృద్ధి సాధించాయని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పల్లెలో పల్లె ప్రగతి హరితహారం, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణం, చిల్డ్రన్స్ పార్కులు, నూతన గ్రామ పంచాయతి కార్యాలయాలు నిర్మించారని అన్నారు. అదే విధిగా గిరిజన తండాల్లో గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సోసైటి చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్, సంగెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూటి సారంగపాణి, మండల ఎంపీపీ కందకట్ల కళావతి, జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, మండల రైతు కన్వీనర్ కే.నరహరి, ఆయా గ్రామాల సర్పంచులు గోపాల్ రావు, పులుగురి సాగర్ రెడ్డి, జయశ్రీ దీలీప్ రావు, దొనికన రమశ్రీనివాస్, మాజీ ఎంపీపీలు చోల్లేటి వీరాచారి, దొనికనల మల్లయ్య, ఆయా గ్రామాల ఎంపిటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసైన వ్యక్తి మృతి



రఘునాథపల్లి, నవంబరు 25 ప్రభాతవార్త :

మద్యానికి బానిసైన వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కొడగాని మాధవరావు(35)కు గత 15సంవత్సరాల క్రితం దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన అనితతో వివాహం జరిగింది. కొంత కాలం అన్యోన్యంగా కొనసాగిన వారి కాపురంలో తాగుడు కారణంగా గొడవలు జరుగుతుండేవని తెలిపారు. అతని తీరులో మార్పురాకపోవడంతో విసుగుచెందిన భార్య హన్మకొండలోని తన పుట్టింటికి ఇద్దరు పిల్లలను తీసుకుని కొద్దిరోజుల క్రితం వెళ్లిపోయింది. భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో మనస్థాపంతో మాధవరావు మద్యానికి మరింత బానిసైనట్లు తెలిపారు. దీంతో అతని ఆరోగ్యం పరిస్థితి పూర్తిగా విషమించడంతో కొంతకాలంగా చికిత్స తీసుకున్నట్లు తెలిపారు. అయినా కూడా అతనిలో మార్పురాకపోగా మరింత మద్యానికి బానిసై మృతిచెందాడు. కాగా, అతను ఇంట్లో ఒంటరిగా ఉండటంతో ఎవరూ అంతగా గమనించలేదు. శనివారం చుట్టుపక్కల వారికి మాధవరావు ఇంటినుంచి కుళ్ళిపోయిన వాసన వస్తుండడంతో అనుమానం వచ్చిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు గ్రామానికిచేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. మృతుడు మాధవరావుకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, ప్రస్తుత భార్య హన్మకొండలో ఉంటుందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## నాయకుల ఇళ్లల్లో పోలీసుల సోదాలు

గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరుకున్న తరుణంలో అభ్యర్థులు, వారి పార్టీ నాయకులు ఓటర్లను ప్రలోభపెట్టే దిశగా చేపట్టే కార్యక్రమాలపై పోలీసులు నిఘా పెంచారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం స్థానిక బిజెపి, కాంగ్రెస్ నాయలకు చెందిన ఇళ్లల్లో గూడూరు పోలీసులు సోదాలు నిర్వహించారు. మండలంలోని మచ్చర్ల గ్రామంలో కూడా ఇక్కడి బిజెపి నాయకుడి ఇంటిలో సోదాలు నిర్వహించారు. కాగా పెద్ద మొత్తంలో డబ్బు డంప్ చేసినట్లుగా అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఈ సోదాలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. ఈ దాడుల్లో పిఎస్ఐ వంశీధర్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు బ్రహ్మారథం పడుతున్న ప్రజలు

మహబూబాబాద్, నవంబర్25, ప్రభాతవార్త

అసెంబ్లి ఎన్నికల నేపథ్యంలో గడపగడపకు ప్రచారంలో భాగంగా శనివారం 23వ వార్డు ఎన్‌జిఓస్‌కాలనీలో కాంగ్రెస్ మహిళ నాయకురాలు లకావత్ పద్మ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళీనాయక్ హస్తం గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను విస్తృతంగా ప్రచారం చేశామన్నారు. కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో ఎలాంటి పథకాలు అందలేదని ప్రజలు చెబుతున్నారని అన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన వారందరికి అందేలా చూస్తామని అన్నారు. గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లే తప్పా కొత్తగా ఇచ్చిందేమి లేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో నాయకులే బాగుపడ్డారు తప్పా సామాన్యుల పరిస్థితి అధోగతి పాలైందన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పాలనను తరిమికొట్టి రానున్న ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, కోల సత్యనారాయణ, మోతిలాల్, భాస్కర్, శంకర్, అలువాల వెంకన్న, వెంగల్, సురేష్, కిషన్, ఉపేందర్, యాకాంబ్రం, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన అభిజ్ఞత



చెన్నారావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

స్థానిక జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐఈఈఈ స్టూడెంట్ చాప్టర్, ఐఈఈఈ కలో బరటెక్ సమన్వయ ఆధ్వర్యంలో రెండు రోజుల నేషనల్ లెవల్ టెక్నికల్ ఫెస్ట్ అభిజ్ఞత-23 శనివారం ఘనంగా ముగిసింది. ముఖ్య అతిథి వైస్ చైర్మన్ స్టూడెంట్ ఆక్టివిటీ చైర్ మహేష్ నీరటి మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ దాని ఉపయోగాలు, జీవన నైపుణ్యం వృద్ధి, మనస్తత్వాన్ని అభివృద్ధి చేయడం వల్ల లక్ష్య సాధనకు ఎంతో తోడ్పడుతుందని అన్నారు. విద్యార్థులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, ప్రాజెక్టు ఎక్స్‌పో త్రీడీ మెషిన్ ప్రదర్శన, మాక్ ఇంటర్వ్యూ, నూతన ఆవిష్కరణపై పాల్గొన్న విద్యార్థులకు గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికేట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, శంకర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ వీ. జానకి, వైస్ ప్రిన్సిపాల్ డా.పీ.శ్రీనివాస్‌రావు, అకాడమీ డీన్ ఎండీ. హమీద్, పాషా, అభిజ్ఞత ప్రోగ్రాం కోఆర్డినేటర్ అండ్ ఈఈఈ విభాగ అధిపతి రజినికుమార్, అడ్వైసర్ డా.సంధ్యారాణి, సీఎస్ఈ అడ్వైజర్ డా.షేక్ మస్తాన్, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అడవిరంగంలో ఇంటింటా ప్రచారం



దుగ్గొండి, నవంబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలువాలని ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు శానబోయిన రాజ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా ఉన్నారన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోకసారి నియోజకవర్గ ప్రజలు పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండెం రమాదేవి విజేందర్‌రెడ్డి, సింగతి రాజన్న, సింగతి కార్తిక్, భూంపెల్లి రజినీకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ దృష్ట పాలనను అంతం చేసి తెలంగాణను రక్షించుకుందాం



ఏటూర్‌నాగారం, నవంబర్ 25, ప్రభాతవార్త:

తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య

ఏటూర్‌నాగారం, నవంబర్ 25, ప్రభాతవార్త: కేసీఆర్ దృష్ట పాలనను అంతం చేసి తెలంగాణను రక్షించుకుందామని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ తెలంగాణను అపహాస్యం చేసిన కేసీఆర్‌ను ఓడించి తెలంగాణ సమాజాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ములుగు నియోజకవర్గంలో విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆయన విమర్శించారు. పేరుకే ములుగు జిల్లా ప్రకటించారు కానీ, మౌళిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా అభివృద్ధిలో వివక్షతన చూపించడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సీతక్క ప్రతిపక్ష పార్టీకి చెందడం, కేసీఆర్ ప్రలోభాలకు లొంగకుండా, గెలిచిన పార్టీని మోసం చేయకుండా నియోజకవర్గ ప్రజల పక్షాన సీతక్క ధైర్యంగా నిలబడిందని కొనియాడారు. అలాంటి బలమైన ఆదివాసి నాయకురాలిని ఓడించాలని కుట్రతో , డబ్బు సంచులు అందించి అనైతిక రాజకీయాలు చేస్తున్న బీఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలు, అన్ని సర్వేలు చెబుతుంటే ములుగులో మాత్రం బీఆర్ఎస్ గెలుస్తుందని చెబుతున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని అన్నారు. నియోజ వర్గంలోని ప్రజలు, నిరుద్యోగులు, ఉద్యమ కారులు, విద్యార్థులు, యువత, రైతులు మరియు మహిళలు, ప్రజా సంఘాల వారు పార్టీలకు అతీయుతంగా సీతక్కను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రాంమ్మూర్తి, రాష్ట్ర నాయకులు సాయి, నరేంధర్, కుమార స్వామి, బీసి న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్, పటేల్ వనజ అక్క, టిజేఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రత్నం కిరణ్, న్యాయవాదులు సత్యనారా యణ, సుందర్‌రావు, చామర్తి కుమార్ గార్గే, ధనలక్ష్మీ, సద్గుణ, సాంబారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


**ఫార్మాట్ సి-1**

(అభ్యర్థి టీవీ మరియు వార్తాపత్రికలలో ప్రచురించడం కొరకు)

క్రిమినల్ కేసుల గురించి ప్రకటన

(WP (సివిల్) నం. 536 ఆఫ్ 2011లో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం 25 సెప్టెంబర్ 2018 ఇచ్చిన తీర్పు ప్రకారం (పబ్లిక్ ఇంట్రెస్ట్ ఫౌండేషన్ & Ors. Vs. భారత ప్రభుత్వం & Anr.)

అభ్యర్థి పేరు మరియు చిరునామా : దొంతి మాధవరెడ్డి

నివాసం, ఇ.నం. 4-10, అమీనాబాద్, చెన్నారావు పేట్, వరంగల్ - 506 122

రాజకీయ పార్టీ పేరు : ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ

(స్వతంత్ర అభ్యర్థులయితే "స్వతంత్ర" అని రాయాలి)

ఎన్నికల పేరు : తెలంగాణ రాష్ట్ర శాసనసభ

నియోజకవర్గం పేరు : 103-నర్సంపేట్

దొంతి మాధవరెడ్డి అనే నేను పైన పేర్కొన్న ఎన్నికలకు అభ్యర్థిని. ప్రజా సమాచారం కొరకు నా నేరచరిత్ర గురించిన వివరాలను దిగువ పేర్కొంటున్నాను.

ఎ) పెండింగ్ క్రిమినల్ కేసులు

| క్ర. సం. | న్యాయస్థానం పేరు | కేసు నం. మరియు తేది | కేసు స్థితి | సంబంధిత చట్టాల సెక్షన్(లు) మరియు నేరాల సంక్షిప్త వివరణ(లు) |
|---|---|---|---|---|
| 1) | గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జ్ నర్సంపేట | FIR.207/2023, PS నెక్కొండ, వరంగల్ | హాజరుకు | IPC 188 సెక్షన్ పబ్లిక్ సర్వెంట్ ద్వారా జారీ చేసిన ఉత్తర్వుకు విముఖత చూపడం |
| 2) | గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జ్ నర్సంపేట | CC NO. 159/2019, FIR NO. 213/2018 PS నర్సంపేట్ | హాజరుకు | IPC 171 (E) సెక్షన్ - లంచం |

బి) క్రిమినల్ నేరాలకు సంబంధించిన విధించిన శిక్ష వివరాలు

| క్ర. సం. | న్యాయస్థానం పేరు & ఉత్తర్వు(లు) తేదీ(లు) | నేరం(లు) & విధించిన శిక్ష వివరణ | గరిష్టంగా విధించిన శిక్ష |
|---|---|---|---|
| 1) | వర్తించదు | వర్తించదు | వర్తించదు |

# తెలంగాణ అభివృద్ధి కోసం బిజేపికి ఓటు వేయండి

**-ఆదరిస్తే భూపాలపల్లికి రైల్వేలైన్ ఏర్పాటుకు కృషి -ఆడబిడ్డగా ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి -బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కీర్తిరెడ్డి**



చిట్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త
డబుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అభివృద్ధి కోసం బిజేపికి ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజేపి అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బిజేపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని వరికోల్‌పల్లి, కుమ్మరిపల్లి, నైన్‌పాక గ్రామాలలో శనివారం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్, భారాస పార్టీలు దొందు దొందేనని ఎద్దేవా చేశారు. అవినీతి పార్టీలకు కాలం చెల్లిందని పేర్కొన్నారు. కుటుంబ పాలన ఇక రాష్ట్రంలో చెల్లబోదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బిజేపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజాసంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఉచిత బియ్యంతో పాటు గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్ని కేంద్ర ప్రభుత్వ నిధులేనని చెప్పారు. తనను గెలిపిస్తే భూపాలపల్లికి రైల్వేలైన్ ఏర్పాటు చేస్తామని, అలాగే యువతకు ఉపాధి కల్పించే ఐటిఐ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భూపాలపల్లిని, నైన్‌పాక గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇంట్లో ఉన్న అర్హులందరికీ పెన్షన్ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆడబిడ్డగా తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు వీరస్వామి, సంపత్, వివేక్, మహేష్‌బాబు, బుగులయ్య, కొమురయ్య, విజయ్, రమేష్, రవీందర్, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు గొర్రె శశి, మహిళా అధ్యక్షురాలు వనక్క, సీనియర్ నాయకులు చెక్క నరసయ్య, నారాయణ రెడ్డి, శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, నాయకులు శ్రీపెల్లి అనిల్, రాజేష్, పిట్టల నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ గూటికి చింతకానీ ఎంపిటీసీ



కాటారం, నవంబర్ 25, ప్రభాతవార్త
మండలంలోని చింతకానీ ఎంపిటీసీ, బిజేపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గెలుపుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాజయ్య, ఎంపిపి పంతకాని సమ్మయ్య, కుంభం రమేష్ రెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, హజీజ్, చీమల వెంకటస్వామి, కొసరి భాస్కర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఎంమ్మార్ వార్షికోత్సవం




మల్హర్‌రావు, నవంబర్ 25, ప్రభాతవార్త
మండలకేంద్రమైన తాడిచర్ల కాపురం గ్రామంలో బొగ్గు గనులు నిర్వహిస్తున్న ఏఎంఆర్ సంస్థ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు క్యాంప్ ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. గత ఆరు సంవత్సరాలుగా వివిధ స్థాయిలో సంస్థలో పనిచేస్తున్న కార్మికుల ఉద్యోగుల సమిష్టి కృషితో లక్ష్యసాధన సాధించగలిగామని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించడంలో కార్మికుల ఉద్యోగుల కృషి మరువలేనిదని అన్నారు. కార్మికుల ఉద్యోగుల మానసిక ఉత్సాహం కోసం నిర్వహించిన క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్టు హెడ్ చంద్రమౌళి, మేనేజర్ మూర్తి, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## కోరం లేక వాయిదా పడ్డ మండల సభ

మహాముత్తారం, నవంబర్ 25, ప్రభాతవార్త
కోరం లేక మండల సభ వాయిదా పడ్డట్లు మహాముత్తారం ఎంపిపి రత్నం సుబద్ర శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. మహాముత్తారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11:30 ఎంపిపి సుబద్ర అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో 12గంటల వరకు సభ్యులు ఎవరూ హాజరుకాకపోవడంతో కోరం లేనందున సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపిపిఠ సుబద్ర ప్రకటించారు. తిరిగి సమావేశం ఏర్పాటు చేసే తేదీ తదుపరి తెలియజేయటం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశానికి ఎంపిడిఓ పెద్ది ఆంజేయులు, తాసీల్దార్ డి.శ్రీనివాస్, యంపిఓ శ్రీనివాస్ రావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




## బిజెపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- బిజెపి పార్టీ అభ్యర్థి వికాస్ రావు**



చందుర్తి, ప్రభాతవార్త.
భారతీయ జనతా పార్టీ, నరేంద్ర మోడీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి పార్టీ వేములవాడనియోజక వర్గ అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. చందుర్తి మండలంలోని అనంతపల్లి, నర్సింగాపూర్, ఆశిరెడ్డిపల్లి, తిమ్మాపూర్, రామన్నపేట తదితర గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు పెద్ద ఎత్తున వికాస్ రావుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజక వర్గంలోని అన్ని పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఎవరో వచ్చి ఏదో చెప్పి మద్యం పెడితే ప్రజలు నమ్మవద్దని, మీ పిల్లల భవిష్యత్ కోసం బిజెపి బంగారు బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అల్లాడి రమేష్, సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య, పొంచెట్టి రాకేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వికాస్ రావు సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.

## ఆది శ్రీనివాస్ గెలుపు కోసం ఆలయంలో పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.
వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఎన్నికల్లో విజయం సాధించాలని చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం దామోదర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ పుల్కాం లచ్చయ్య, నాయకులు నీరటి ప్రసాద్, వట్టి మల్ల రవి, వట్టిమల్ల మోహన్, సుతారి నారాయణ, పుల్కాం ముత్తయ్య, మడిపల్లి సత్తయ్య, మడిపల్లి దేవయ్య, ఇటిక్యాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఓలపు రాజబాపు



కాటారం, నవంబర్ 25, ప్రభాతవార్త
కాటారం మండలకేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ఓలపు రాజబాపు, యాదవ సంఘం అధ్యక్షులు గద్దం చంద్రయ్యలు శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎంపిపి పంతకాని సమ్మయ్య, గద్దం కొమురయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, జియ్యాని మల్లేష్, బల్ల సమ్మయ్య, చిలువేరు రూపేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



మహాముత్తారం, నవంబర్ 25, ప్రభాతవార్త
మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తైనేని మధూకర్, బొడ్డు రాజు, గున్నాల మధూకర్‌లు శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. వారివెంట పోలంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు రాంనేని వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ వెస్ట్‌జోన్ రెస్లింగ్ టీంల ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25

ప్రభాతవార్త :

ఈనెల 28నుంచి డిసెంబరు 1వ తేదీల మధ్య పంజాబ్‌రాష్ట్రం, మొహలిలోని చండీగడ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించు సౌత్ వెస్ట్‌జోన్ రెస్లింగ్ (పురుషులు, మహిళల) లో పాల్గొను విశ్వవిద్యాలయం టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు తెలిపారు. వీరిలోరెస్లింగ్ (ఫ్రీస్టైల్ పురుషుల)జట్టులో హన్మకొండ న్యూ సైన్స్ డిగ్రీ కాలేజీ నుంచి వి.భారత్, ఎన్.కార్తిక్, హన్మకొండ వాగ్దేవి కాలేజీనుంచి ఎస్.దిలీప్, ఎల్‌బీ కాలేజి నుంచి బి.అఖిల్, కేయూ డిగ్రీ కాలేజీ నుంచి ఎస్.నితిన్, బి.అఖిల్, మణుగూరు



టీటీడబ్ల్యుఆర్‌డీసీ నుంచి ఎ.భానుప్రకాష్; అదేవిధంగా (ఫ్రీ స్టైల్ మహిళా) రేసింగ్ జట్టులో కొత్తగూడెం టీటీడబ్ల్యుఆర్‌డీసీ నుంచి ఎస్ మహేశ్వరి, కె.సంతోషి, ఈ.వెన్నల, కె.రేణుక, హన్మకొండ కిట్స్ కాలేజీ నుంచి జె.మాధూరి, యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుంచి షైక్ రెహన్, వరంగల్ వెస్ట్ టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ నుంచి కె. ఓంప్రశ్శాంతి, విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి పి.రమ్య, అదేవిధంగా రేస్లింగ్ గ్రేకో రోమన్ (పురుషుల) పోటీలలో హన్మకొండ న్యూసైన్స్ డిగ్రీ కాలేజీ నుంచి సిహెచ్. ప్రియతమ్, వాగ్దేవి డిగ్రీ కాలేజినుంచి కె.అఖిల్, యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుంచి సయ్యద్ ముబీ న్, విశ్వవిద్యాలయ వ్యాయామ కళ్ళాశాల నుంచి జి.తిరుపతి, ఎస్.వినయ్‌కుమార్, మహబూబాబాద్ శ్రీకేవిఎస్ డిగ్రీ కాలేజీ నుంచి ఎ.వినోద్ ఉన్నారు. వీరికి మేనేజర్‌గా బొల్లికుంట వాగ్దేవి వ్యాయామ కళాశాల పీడీ పి.లక్ష్మీపతి వ్యవహరిస్తారని తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ టి.శ్రీనివాసరావు వీరిని అభినందించారు.

## జాతీయ సాహస శిబిరానికి వాలంటీర్ల ఎంపిక



ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25

ప్రభాతవార్త :

ఈనెల 23నుంచి జనవరి 1వ తేదీల మధ్య హిమాచల్ ప్రదేశ్, ధర్మశాలలో నిర్వహించు జాతీయ సాహస శిబిరానికి కేయూ నుంచి పది మంది జాతీయ సేవా పథకం వాలంటీర్ (5గురు బాలురు, 5గురు బాలికలు)లను శనివారం జరిగిన ఎంపిక ప్రక్రియలో 150మంది వాలంటీర్ల నుంచి వీరిని ఎంపిక చేసినట్లు విశ్వ విద్యాలయ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాన్ని భారత ప్రభుత్వ కేంద్ర యువజన క్రీడల మంత్రిత్వ శాఖ, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమానికి రాష్ట్ర, జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఠాకూర్ గీత విచేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్.ప్రవీణ్‌కుమార్, సిహెచ్.ప్రసన్నకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నాగార్జున ముదిరాజ్‌ని అసెంబ్లీకి పంపండి

**-ఏఐఫ్‌డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి**

ప్రభాతవార్త–బాలసముద్రం:

వరంగల్ పశ్చిమ శానససభ నియోజకవర్గం నుంచి ఎంసిపిఐయు అభ్యర్థిగా పోటీలో ఉన్న అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్‌డిఎస్) రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ గడ్డం నాగార్జున ముదిరాజ్ కెమెరా గుర్తుకు ఓటు వేసి ప్రజలు గెలిపించాని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి పిలుపునిచ్చారు.శనివారం హన్మకొండ ఏనుగుల గడ్డ, గుడిబాండల్, టైలర్ స్ట్రీట్, కుమర్‌పల్లి, డబ్బల్ ఏరియాలలో డోర్ టూ డోర్ ప్రచారం చుశారు.ఈ కార్యక్రమంలో మాస్ సావిత్రి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని తరువాత అతిపెద్ద త్రినగరిగా ప్రసిద్ధి గాంచిన వరంగల్, హన్మకొండ, కాజీపేట నగరాలు పూర్తిగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి అని కాకతీయ కళా వైభవం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి నోచుకోలేదు అని కాజీపేట రైల్వే జంక్షన్ రోజు రోజుకు నిర్వీర్యం అవుతుంటే,కాజీపేట ఫ్యాక్టరీ ఏర్పాటులో నిర్లక్ష్యం జరుగుతున్న ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు పట్టించుకోవటంలో పూర్తిగా వైఫల్యం చెందారు అని, పారిశ్రామిక అభివృద్ధి లేకపోవడంతో నిరుద్యోగం ఈ ప్రాంతంలో స్వైర విహారం చేస్తున్నది అని కాకతీయ యూనివర్శిటీ,నిట్ లాంటి విద్యాసంస్థలు ఉన్నప్పటికీ వాటికి నిధులు అభివృద్ధికి తీసుకున్న చర్యలు శూన్యం అని వలస వచ్చి వేలాది మంది అసంఘటిత రంగంలో,భవన నిర్మణ రంగంలో,అడ్డా



కూలీలుగా మారి దినం దినం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తీరు కిరాయి ఇండ్లలో ఉండి అద్దె చెల్లించలేక చాలిచాలని జీవితాలు గడుపుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎంసిపిఐయు ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం నాగార్జున ముదిరాజ్, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసరెడ్డి, పార్టీ సభ్యులు జూలూరి ఇందూ, శేఖర్, గడ్డం సుధారాణి, ఎస్‌కే సదానందం, సంధ్య, సుశీల, పొలబోయిన రాజు, జవాజీ బబుల్, గడ్డం బాలకృష్ణ, గడ్డం కోమల తదితరులు పాల్గొన్నారు.

## శారద విద్యాలయంలో మాక్ పోలింగ్



పరకాల, నవంబర్ 25,

ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని శారద విద్యాలయంలో మాక్ పోలింగ్ శనివారం నిర్వహించారు.ఈ ఎన్నికలలో కొంతమంది విద్యార్థిని, విద్యార్థులు నాయకులుగా నిలబడగా మిగతా విద్యార్థులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు మార్క సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఓటింగ్ వయసు రాకముందే ఎన్నికల భావనను పరిచయం చేయడానికి మాక్ ఎన్నికలు నిర్వహించామన్నారు.ఈ ఎన్నికల్లో పాల్గొనే వారికి ప్రజాస్వామ్యం,ప్రభుత్వం పాత్రపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.యువ ఓటర్లను భవిష్యత్తులో బ్యాలెట్ వేయడానికి ప్రోత్సహించడంలో ఈ అనుభవం సహాయపడుతుంది అని అన్నారు.నేడు మంచి నాయకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత యువత మీద ఉందని ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండాలని దేశాభివృద్ధికి పాటుబడే నాయకులను ఎన్నుకోవాలని అవకాశం వస్తే మీరు భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చి అవినీతిమయమైన వ్యవస్థను మార్చాలని స్వార్థం రాజకీయ నాయకులను స్వస్తివాచకం పలకాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి దళితఫెడరేషన్ మద్దతు

పరకాల, నవంబర్ 25,

ప్రభాతవార్త



పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటిచేస్తున్న అభ్యర్థికి రేవూరి ప్రకాష్‌రెడ్డికి తన సంపూర్ణ మద్దతు అంటుందని ఆలిండియా దళిత్‌రైట్స్ ఫెడరేషన్ ప్రకటించింది. శనివారం సాయంత్రం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మోకినపల్లి జ్ఞానసాగర్, ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాజు మాట్లాడుతూ రాష్ట్రం కేసిఆర్ నియంత పోకడలను అనిచివేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు తాము కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి తప్పా మిగతా ఏ ప్రభుత్వం దేశ అభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పాటుపడలేదని మండిపడ్డారు. గత తొమ్మిది సంవత్సరాలుగా పరిపాలన నిర్వహిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులను కంపెనీలను తామే తెచ్చామంటూ చెప్పుకుంటున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ రాక్షస పాలన అంతమొందించాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీలతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.




## అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్‌కు అండగా నిలవండి

**-పరకాలలో పలు వార్డులలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే చల్లా సతీమణి జ్యోతి**



పరకాల, నవంబర్ 25, ప్రభాతవార్త

గడిచిన పదేండ్లలో జరిగిన అభివృద్దిని చూసి మంచి చేస్తున్న పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అండగా నిలవాలని ఆయన సతీమణి చల్లా జ్యోతి అన్నారు.శనివారం పరకాల పట్టణంలోని 21, 9వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మహిళలు జ్యోతికి మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పరకాల అభివృద్దే మా అభిమతమని..పరకాల నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు శ్రయశక్తుల కృషి చేస్తామన్నారు. 2014కు ముందు,తర్వాత ఎలా ఉందో ప్రజలు ఒకసారి మనస్సుపెట్టి ఆలోచించి చూడాలని కోరారు.పరకాల పట్టణం దశదిశగా అభివృద్ది చేయడమే లక్ష్యంగా శ్రమిస్తున్నట్లు తెలిపారు.గతంలో పట్టణవాసులు ఎదుర్కుంటున్న ఎన్నో సమస్యలు పరిష్కరించమన్నారు.ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారాలతో ప్రజల్లోకి వస్తున్న వారి పట్ల అప్ర మత్తంగా ఉండాలన్నారు.గడపగడపకు వెళ్లి బొట్టుపెట్టి చల్లా ధర్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో విజయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌లకు పోస్టల్ బ్యాలెట్

పరకాల, నవంబర్ 25, ప్రభాతవార్త



పోలింగ్ శాతం పెంచే చర్యల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం జర్నలిస్టలకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించింది 30న జరిగే తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంగా అమల్లోకి తెచ్చింది. ఎన్నికలలో ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టలు కూడా విధి నిర్వాహణలో ఉంటున్నందున వారికి కూడా పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించింది. సీనియర్ జర్నలిస్ట్ ఇండియన్, జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మెండు రవీందర్‌కు పరకాలలో ఓటు ఉంది. వరంగల్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ జారీ చేశారు. శనివారం పరకాల సహాయ రిటర్నింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## కుంకుమేశ్వరాలయంలో అన్నదానం

పరకాల, నవంబర్ 25,

ప్రభాతవార్త



పరకాల పట్టణంలో ప్రసిద్ధి శ్రీకుంకుమేశ్వర దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆకాశ దిపోత్సవం, మహాఅన్నదాన కార్యక్ర మం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. ఆలయ పూజారి కోమాళ్ళపల్లి సంపత్‌కుమార్‌శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజే శారు. కార్తీక మాసం నిత్య అన్నదాన కార్యక్రమాల్లో భాగంగా శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో మహాఅన్నదానం అల్పాహార దాత గోరంటల రాజ్యలక్ష్మి- శంకర్‌లింగం దంపతులు భక్తులకు అందించారు. వంశానుగత అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణశర్మ, భక్తులు పాల్గొన్నారు.

# బిజెపి కాంగ్రెస్‌లది కుర్చీల కొట్లాట





**-బిఆర్ఎస్‌ది అభివృద్ధి తండ్లాట**

**-అధికారంలోకి రాగానే నెక్కొండను మున్సిపాలిటిగా అప్‌గ్రేడ్ చేద్దాం -మంత్రి హరీష్‌రావు**

**నెక్కొండ, నవంబర్ 25, ప్రభాతవార్త**

బిజెపి, కాంగ్రెస్‌లది కుర్చీల కోసం కొట్లాల అని కాని బిఆర్ఎస్ ది మాత్రం ప్రజాభివృద్ధి తండ్లాట అని మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం నర్సంపేట నియోజకవర్గం నెక్కొండలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన రెడ్డికి మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలో హరీష్‌రావు పాల్గొని మాట్లాడుతూ మన మీటింగులకేమో ఇసుకేస్తే రాలనంత జనం వస్తుంద్రు. రాని సీఎం పదవి కోసం కాంగ్రెస్‌లో కొట్లాట చూస్తున్నామన్నారు. కరోనా కాలంలో మన దగ్గర పైసలు లేక రైతు బంధు కుదరదని అధికారులు చెప్పింద్రు. కాని కేసిఆర్ ఒప్పుకోలే. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు బంద్ పెట్టి అయినా సరే రైతులకు రైతుబంధు పెట్టాలని కరాఖండిగీ చెప్పిండు. మన ఇంటోడు కేసిఆర్ కావాలా? లేక మరక పడ్డోడు రేవంత్‌రెడ్డి కావాలా? అన్నారు. ఈ గడ్డ మీద పుట్టిన బీఆర్ఎస్ కావాలా? ఢిల్లీలో పుట్టిన జాతీయ పార్టీలు కావాల్నా? కేసిఆర్‌ని శాసించేది. మీదరు. బీఆర్ఎస్ పార్టీని నడిపేది మీదు. రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డిలను ఢిల్లీలో ఉండే బాసులు నడిపిస్తారు. మా కమాండ్‌తో నడిచే కేసిఆర్ కావాలా? ఢిల్లీ రిమోట్‌తో నడిచే కాంగ్రెస్, బిజెపిలు కావాలా? తెలంగాణ వచ్చిన తర్వాత రెండు పంటలు పండిందా లేదా? కర్ణాటక గెలిచినంక కాంగ్రెసోళ్లు ఒడ్డున పడ్డారు. ఇప్పుడు సమస్య వచ్చి ఎవరిని అడగాలో తెలియక అక్కడోళ్లు పరేషన్ అవుతున్నారన్నారు. మొన్నటి వరకు మోడల్ అని చెప్పి ఇప్పుడు మాట మార్చింద్రు కాంగ్రెస్ లీడర్లు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంట్ 10 హెచ్‌పీ మోటర్ అంటడు. ఆయనకు దమాక్ ఉందా అసలన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి రిస్క్‌లో పడొద్దు తర్వాత మమ్మల్ని అడగొద్దన్నారు. రిస్కు వద్దు కారుకు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ ప్రతి రైతుకు ఏడాదికి 15వేలు ఇస్తాం అంటుంది. కాని కేసిఆర్ ఎకరాకు 16వేలు ఇస్తా అన్నడు. ఎన్నికల కమీషన్ రైతుబంధు నిధుల విడుదలకు అనుమతినచ్చింది. సోమవారం పొద్దున చాయ్ తాగే వరకు మీ ఫోన్లు టింగు టింగుమంటాయన్నారు. దేవుడు మన తరుపున ఉన్నాడు. రైతులకు డబ్బు ఇవ్వడం న్యాయమేనని దీవించిండు. ఎస్టీలకు పదిశాతం రిజర్వేషన్లు, తండాలు గ్రామపంచాయతీలు నల్లాల ద్వారా నీళ్ల రోడ్డు వేయించినం, రైతుబుందుకు ఇచ్చినట్లు రుణమాఫికి కూడా అనుమతి ఇస్తే అది కూడా చేసేస్తాం. ఒకవేళ అనుమతి రాకపోతే మళ్లి వచ్చేది కేసిఆర్ కాబట్టి వడ్డీతో కలిపి మాఫీ చేస్తామన్నారు. రైతుబందు కింద ఇప్పటి వరకు 80వేల కోట్లు ఇచ్చాం. అలాంటిది మిగిళిన రుణమాఫి నాలుగు వేల కోట్లు ఇవ్వలేమా అన్నారు. ఇళ్ల జాగాలు లేని వారికి జాగ ఇచ్చి ఇల్లు కూడా కట్టిస్తామని హామి ఇస్తున్నామన్నారు. కరోనా వల్ల కొంత ఇబ్బంది ఏర్పడింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మళ సీతారామన్ మొన్న వచ్చి క్లారిటీ ఇచ్చిందన్నారు. బోరుబావుల కాడ మీటర్లు పెట్టలేదని, 28వేల కోట్లు ఆపేసినామాని స్పష్టం చేసింది. కేసిఆర్ 28వేల కోట్లు వదులుకున్నాడు కాని మోటర్లకు మీటర్లు పెట్టలేదన్నారు. గొంతులో ప్రాణం ఉండగా రైతులకు మీటర్లు పెట్టనివ్వనని తెగేసి చెప్పిన కేసిఆర్‌ను మనం కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ మార్పు కావాలి అంటున్నారు. ఏ మార్పు కావాలి రెండు వేల ఫించన్‌ను 200 చేస్తారా? 24గంటల కరెంటు తీసి మూడు గంటలు కరెంటు ఇస్తారా. ఈ మార్పు మనకు కావాలా. నాడు బొంబాయికి వలుసలు ఉండేవి, నేడు ముంబాయి ఛత్తీస్‌ఘడ్ నుంచి నాట్లు వేస్తున్నారు. ఇది అసలు సిసలు కేసిఆర్ తెచ్చిన మార్పులన్నారు. గిరిజనులు అడిగినవన్ని చేసినాం. ఇక ఒక్కటి బాకీ ఉన్నామన్నారు. ఈ సారి బీఆర్ఎస్ గెలిస్తే గిరిజన బందు ఇచ్చికాపాడుకుంటాం. తెలంగాణ వచ్చిన తర్వాత కేసిఆర్ పేకాట క్లబ్బులు బందు చేసిండు. గతంలో పేకాట వళ్ల ఎన్నో సంసారాలు కరాబు అయ్యాయన్నారు. కాంగ్రెస్ మళ్లీ వస్తే గల్లీకో పోకాట క్లబ్బు తెచ్చి మహిళల పుస్తెలతాడు తెంపుతుంది. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలు వారి సొంత రాష్ట్రాల్లో గెలిచింది. కేవలం రెండు సీట్లే వారు వచ్చి మనల్ని మోసం చేయాలని చూస్తే మనం మోసపోదామా? సొంత రాష్ట్రంలో ప్రజలు బండకేసి కొట్టింద్రు, మీరు పనికిరారని అక్కడి ప్రజలు తరిమేసింద్రు. ప్రజలే హైకమాండ్ అనుకొని కేసిఆర్ పనిచేస్తుండు. ఒక్కసారి అని కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడుతాం. మొత్తం తెలంగాణ జిల్లా కేంద్రంలో కాకుండా మెడికల్ కాలేజి ఉన్నది కేవలం నర్సంపేటలోనే అన్నారు. నర్సంపేటలో బిఆర్ఎస్ గెలువంగానే నెక్కొండను మున్సిపాలిటీగా జీవో జారి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్లు మారం రాము, జలగం సంపత్‌రావు, కొమ్ము రమేష్‌యాదవ్, అబ్దుల్‌నబి, సంగని సూరయ్య, కొణిజేటి బిక్షపతి, తోట సాంబయ్య, గుంటుక సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు పథకానికి ఓకే చెప్పిన ఈసీ



**-సంబరాల్లో మునిగిన నర్సంపేట ప్రజలు**

**నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త**

రైతు బంధు పథకముకు ఈసి ఓకే చెప్పారని నర్సంపేట నియోకవర్గ ప్రజలు సంబరాల్లో మునిగారని 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ తెలిపారు. శనివారం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కొరకు ముమ్మరంగా 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం చేసినటువంటి పనులను వివరిస్తూ, రైతుల పట్ల కేసీఆర్ మనసున పుట్టిన టువంటి ఆలోచన రైతు బంధు పథకం. అటువంటి పథకమును అడ్డుకొని కాంగ్రెస్ నాయకులు చేసినటువంటి ఫిర్యదు మేరకు ఎలక్షన్ కమిషన్‌తో రైతుల యొక్క బాధలను వివరించి అట్టి ఆర్థిక సహాయం రైతులకు మనం చేయడం అది మన బాధ్యత అని తెలుపగా ఎలక్షన్ కమిషన్ రైతు బంధును విడుదల చేసిన క్రమంలో కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ మరియు రైతులకు శుభాకాంక్షలు తెలుపుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవ తీసుకొని నర్సంపేటకు తీసుకుని వచ్చినటువంటి అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఈవీఎం(ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)లో నాలుగవ నంబరు గుర్తుపై ఏ విధంగా ఓట్ చేయాలో వార్డులోని ప్రజలకు గడపగడకు తిరిగి వివరంచి సుదర్శన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం కౌన్సిలర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, కృష్ణ, శెర్ల శ్రీనివాస్, చల్ల కరుణాకర్, దోనాల రవి, నాడెం ఇందిరా, కొమ్మ స్వరూప, ఇనిగాల పద్మ, కందిమల్ల వెంకటలక్ష్మి, ఇప్ప పద్మ, కుక్కల మల్లయ్య, మానగాని చంద్రమౌళి, వల్లాల జనారధన్, నాగిశెట్టి ప్రవీణ్, గ్యార శ్రీకాంత్, పస్తం హనుమంతు, పస్తం రాము, నాడెం సాంబయ్య, అవుల శ్రీకాంత్, మద్దెల రాజు, శీలం శ్రీను, చల్ల నారాయణ, అశోక్, అకాస్, రాజేందర్, సాయి, రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్భాలో విద్యార్థినీలకు అవగాహనా సదస్సు

**చెన్నారావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త**

జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొని జయముఖి ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మండలంలోని కేజీబీవీలో రుతుస్రావం- పరిశుభ్రత అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫార్మా డి విద్యార్థినీలు మాట్లాడుతూ రుత్రస్రావం అనేది



ఒక సహజ సిద్ధమైన శరీర లక్షణం ఈ విషయంలో ఆడపిల్లలు ఎలాంటి జాగ్రత్తలు ఆహార నియమాలు పాటించాలో అవగాహన కల్పించారు. అలాగే శానిటరీ ప్యాడ్స్ వాడడం వలన కలిగే ప్రయోజనాలు, హ్యాండ్ వాషింగ్ యొక్క ప్రాముఖ్యత ఆ సమయంలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ పీవో అశ్విన్‌కుమార్, పాఠశాల సీఆర్‌టీ ఉపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, సుజాత, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# అయ్యప్ప దేవాలయంలో 23వ మండల పూజ మహోత్సవం



**నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో 10వ రోజు కొనసాగిస్తూ దాతలుగా అజ్మీరా కార్తీక్ స్పందన, గట్ల సాయిరాం నవ్యశ్రీ, కుప్ప సంతోష్ కుమార్ శ్రీలేఖల కుమారుడు విష్ణు, గట్టు రమేష్ ధనలక్ష్మి, కొణతం శ్రీనివాస్ రెడ్డి, అనితలు పెళ్లిరోజు, జన్మదిన శుభాకాంక్షల సందర్భంగా అయ్యప్ప స్వామి విగ్రహానికి అభిషేకాలు జరపగా నైవేద్యం సమర్పించి మాలధర స్వాములకు భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఎలక్షన్ పర్వదిన సందర్భంగా భక్తులు మాలధర స్వాములు తక్కువ సంఖ్యలో ఉన్నారు. తదుపరి మాల సమయం ఉంటుంది. 41 రోజు దీక్ష భక్తులు అధిక సంఖ్యలో మాల ధరించి ఆలయాన్ని సర్వశింప చేయాలని కోరుతూ సోమవారం కార్తీక పౌర్ణమి రోజు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు దంపతులు కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ ఆలయ పుర:నిర్మాణానికి ప్రతి ఒక్క భక్తులు తమ వంతు అనేక విధాలుగా సహకరిస్తూ ఆలయ అభివృద్ధికి తోడ్పాలని ఆలయ మహా అన్నదానంలో నైవేద్యం స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, శింగిరికొండ వేణు గోపాల్ గుప్తా, భూపతి రాజశేఖర్, కాట రఘు, కొల్లూరు లక్ష్మినారాయణ, ఆలయ అర్చకులు దేవిష్ మిశ్రా, తివారి సాహు, గురుస్వాములు, దేవాలయ కమిటీ సభ్యులు, ఆలయ గుమస్తాలు, వంటశాల గోపి లక్ష్మి బృందం దేశి రాము, పూల శ్రీధర్, మాలాదర స్వాములు, దాతలు బంధుమిత్రులు, నర్సంపేట పలు గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిలా పాటుపడాలి

**దుగ్గొండి, నవంబర్ 25, ప్రభాతవార్త**

ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పీజీతండా గ్రామం నుండి. వివిధ పార్టీలకు చెందిన పలువురు పెద్ది సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగమ్మ, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సర్పంచ్ మంగమ్మ, నాయకులు రమేష్, శ్రీనివాస్, రాజశేఖర్, రాంధన్, రవి, సల్మాన్, సరియా, బావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి జగన్నాయక్

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్**

**పార్టీ కండువా కప్పిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి**



**ములుగు, నవంబర్ 25, ప్రభాతవార్త :** బిజెపి పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పోరిక జగన్నాయక్, బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్‌లు శనివారం రాత్రి టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో సుమారు 30 మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా, గిరిజన కార్పోరేషన్ చైర్మన్, మాజీ మంత్రిగా విధులు నిర్వహించి ఈ ప్రాంతంలో మంచి పేరున్న నాయకుడిగా ఉన్న జగన్నాయక్ ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులు. ఈ క్రమంలో ములుగు బిజెపిలో చేరిన జగన్నాయక్ తిరిగి ఆ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరారు. అలాగే ములుగు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ములుగులో సీతక్కను గెలిపించుకోవాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో న్యాయవాది ఒరుగంటి రాజేందర్, నాయకులు తోట రాజేందర్, కంచం రాజయ్య, తోట మధూకర్, ఇండ్ల శంకర్, మల్లంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, నియోజకవర్గ ఇంచార్జీ రవళి రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అడవుల్లో ఎన్నెన్నో అందాలు..!

**-అభయారణ్యం చూడముచ్చటగా ఉంది**

**-వన్యప్రాణుల కేరింతలు ఎంతో అద్భుతం -అడవుల్లో నాలుగు గంటలు విహరిస్తూ పదేండ్ల ఆయుష్షు పెరిగిద్దని సైంటిస్టుల సూచనలు**





**మేడారం, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతంలోని అడవుల్లో ఎన్నోన్నో అందాలున్నాయని అడవులను చూసేందుకు రెండు కళ్ళు చాలవని పర్యాటకులు అంటున్నారు. హైద్రాబాద్‌లోని స్వచ్ఛంద సంస్థ ఓ ప్రైవేటు హై స్కూల్‌కు చెందిన పరిశోధక విద్యార్థులు తాడ్వాయి అడవులను సందర్శించారు. మూడు రోజులుగా తాడ్వాయి వన కుటీరాలు, దామరవాయిలోని రాకాసిగుహలు, కొండపర్తిలోని బ్యాక్‌బెర్రీ, జలగలంఛలోని అర్బ్రి, మేడారంలోని సమీపంలోని కొండ్రేటి వాగు ఏరియాలు సందర్శించారు. తాడ్వాయి వన్యప్రాణి విభాగం రేంజర్ చౌకత్ అలీ ఆధ్వర్యంలో ఈ ఏరియాలను పర్యాటక పరిశోధన విద్యార్థులు సందర్శించారు. విద్యార్థుల ప్రతినిధి ఈ సందర్భంగా మాట్లాడుతూ .. తాము ఎంతో కాలంగా తాడ్వాయి అభయారణ్యాన్ని సందర్శించి పరిశీలించాలని అనుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా పైన తెలిపిన ఏరియాలలో రకరకాల జంతువులు విహరిస్తున్నాయని, అబ్బుర పరిచే పచ్చికబయళ్ళు ఎంతో బాగుంటాయన్నారు. అంతేకాకుండా దామరవాయిలోని రాకాసి గుహలు ఆదిమానవుడు నివసించినట్లు ఆనవాళ్ళు చూశామన్నారు. ఇంత చరిత్ర ఆదిమానవులు పుట్టుకతోనే అడవుల్లో నివసించే వారని ఈ గుహలను చూస్తే రాతియుగంలో మానవులు సంచరించి రాతితో పనిముట్టు చేసినట్లుగా ఆనవాళ్ళు లభించాయన్నారు. అదేవిధంగా చింతలమోరి వద్ద వందలాది ఔషధ గుణాలు కల మొక్కలు చూశామన్నారు. ఈ ఔషధ గుణాల మొక్కలతో జీవ వైవిధ్యానికి ఎంతో దోహదపడతాయన్నారు. వైల్డ్ లైఫ్ డివిజన్ అధికారి రాహుల్‌కిషన్‌జాదవ్, అనుజ్ అగర్వాల్, డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు టూరిజం విద్యార్థులకు అడవుల్లోకి తీసుకుని వెళ్ళి వాటి ఆవశ్యకతపై వివరించినట్లు ఎఫ్ఆర్‌వో చౌకత్‌అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ స్కూల్ టీచర్లు రమాదేవి, ఉమారాణి, వందమంది విద్యార్థులు అడవి శాఖ అధికారులు లింగయ్యనాయక్, డిప్యూటీ రేంజర్ శ్రీనివాస్, బీట్ అధికారి నవ్య, ఎస్‌హెచ్‌వో పాల్గొన్నారు.

## ములుగు వార్త

### ఘనంగా గడ్డం రవీందర్ రెడ్డి వర్థంతి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల ప్రథమ ఎంపిపి గడ్డం రవీందర్ రెడ్డి 2వ వర్థంతి వేడుకలను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శనివారం ఎంపిటిసి గడ్డం రణధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ న్యాత విజయ్ జార్జ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డం రవీందర్ రెడ్డి సమాజంలో సాంఘిక అసమానతలు లేకుండా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ధన బలం లేకున్నా జన బలంతో సమాజంలో ముందుకు సాగారని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే రవీందర్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, నాయకులు కొండ లక్ష్మణ్ గౌడ్, లింగంపల్లి బాబు, గౌతం రాజు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మల్యాల గంగ నర్సయ్య, గడ్డం రవీందర్ రెడ్డి, కుమ్మరి దయాకర్, గోగుల బాబు, ముస్కు పద్మ మల్లారెడ్డి, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఇసాక్ తదితరులున్నారు.

### కాంగ్రెస్ నాయకుల భారీ ర్యాలీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, డివిజన్ ఇన్‌ఛార్జి దేవనపల్లి చక్రపాణి, డివిజన్ అధ్యక్షులు మార్క రాజు, రాకేష్, సంపత్, మారం కుమార్, రమేష్, మారుపాక ఓదెలు, సురేందర్, అవినాష్, సరోత్తమ రెడ్డి, పూర్ణ చందర్, కుమార్, సల్ల ఒదిన్, ఇమ్రాన్, రాజలింగు, శంకర్, ఫయాజ్, సునీత, భారతి, అనిత, రజియా బేగం తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# కొబ్బరిబెల్లం పూజార్లకే చెందాలి

**-ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో ముందు ఉంచాం**


**-పూజార్ల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణ**

**-ఎండోమెంట్, ఎక్సైజ్ అధికారుల చేతివాటంతో అమ్మకాలు**

**-జాతర నిర్వహించేది పూజార్లు అయితే అమ్ముకుని లాభపడేది దళారులా ?**

**-ఐటిడిఏ పీవోను కలిస్తే కలెక్టర్‌ను సంప్రదించాలని తెలిపే**

**-చిలికి చిలికి గాలి వాన వలెనే మారుతున్న గొడవ**



**మేడారం, ప్రభాతవార్త :** భక్తులు, దేవతలకు మొక్కుల రూపంలో సమర్పించే కొబ్బరి బెల్లం పూజార్లకే చెందాలని పూజార్లు అంటున్నారు. ఈ విషయాన్ని గత ఏడాది లోనే జాతర సమీక్షలో మంత్రి దృష్టికి తీసుకురాగా ఈ విషయం ములుగు కలెక్టర్ పరిష్కరిస్తామని తెలిపారన్నారు. అయినప్పటికి తాము సమయమనం పాటించగా ఇదిగో, అదిగో అని కాలయాపన చేశారని ఆరోపించారు. జాతర నిర్వహించేది సమ్మక్క సారలమ్మ పూజారులు అయితే ఇతర వాళ్లకు కొబ్బరి బెల్లాన్ని ఏ విధంగా పాపులు నిర్వహిస్తారని ప్రశ్నించారు. చెట్టు పేరు చెప్పి కాయలను అమ్ముకున్న విధంగా ఈ వ్యవహారం మారిందన్నారు. మేడారానికి చెందిన కొందరు ఆదివాసీ గిరిజనులు ఇతర వాళ్లకు కలుపుకుని కొబ్బరి బెల్లాన్ని అమ్ముకుంటున్నారని పూజారులంతా ముక్తకంఠంతో తెలపగా చూద్దామని, పరిష్కరిస్తామని దేవాదాయ శాఖ ఈవో అన్నారన్నారు. ఎండోమెంట్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు తెరచాటున బెల్లానికి అనుమతులు ఇవ్వడం ఏ మాత్రం బాలేదన్నారు. పూజారుల సంఘాన్ని సంప్రదించకుండా ఏ విధంగా అనుమతులు ఇస్తారని దుయ్యబట్టారు. ఐటిడిఏ పీవోను సంప్రదిస్తే పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చామన్నారు. ములుగు సబ్ కలెక్టర్‌ను సంప్రదించామని తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, సిద్దబోయిన జనార్ధన్, అభ్యుదయ సంఘం యూత్ అధ్యక్షుడు సిద్దబోయిన కృష్ణ, సారలమ్మ పూజారులు కాక సారయ్య, కాక కిరణ్, మరికొందరు గ్రామస్తులు ఉన్నారు.

# ఓటింగ్‌శాతం పెంచెందుకు సరికొత్త వరవడికి నాంది పలకాలి



**మహబూబాబాద్,నవంబర్25,ప్రభాతవార్త**

విద్యా ధికులు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు పరిపాలకులను ఎంపిక చేసుకోవడంలో విచక్షణతో అత్యధికమంది ఓటుహక్కు వినియో గించుకొని సరికొత్త వరవడికి నాంది పలు కాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లాకేంద్రం లోని కోర్టులో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఓటుహక్కు నమోదును పెంచడంలో భాగంగా చేపట్టిన స్వీప్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమభావంతో చేపడుతున్న స్వీప్ కార్యక్ర మాలు ప్రజలను ఆలోచింపజే స్తున్నాయన్నారు. విద్యావంతులే ఓటుహక్కును వినియో గించు కోలేక పోతు న్నారనేది జగమెరిగిన సత్యంగా పెర్కొన్నారు. ఇది రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం అని నిర్లక్ష్యం వహిస్తే సమాజం నష్టపోతుందన్నారు. దేశం నాకేమి ఇచ్చిందనేది ప్రధానం కాదని నేనేమి చేశాను అన్నదే ఆలోచించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. ఓటు వేయడం అనేది సామాజిక బాధ్యతగా గుర్తుంచుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలలోనే ఓటు వేసేందుకు నిర్లక్ష్యం చూపుతున్నారని అందుకే స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామ న్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో స్వీప్ ప్రచరా స్టిక్కర్లను ఆవిష్కరించారు. తెలంగాణ సాంస్కృతిక సారధులు తమ కళా ప్రదర్శన ద్వారా ఓటు హక్కు నమోదుపై కార్యక్ర మాలు నిర్వహించా లన్నారు. ఈ కార్యక్ర మంలో జడ్జిలు సురేష్, మౌనిక, తిరుపతి, బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ వెంకటస్వామి న్యాయ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజి తరువాయి :**

నాయక్, పోలీస్ ప్రత్యేక పరిశీలకులు దీపక్ మిశ్రాలు సూచించారు. కలెక్టర్ చాంబర్‌లో ప్రత్యేక సాధారణ పరిశీలకులు అజయ్ నాయక్, ఎన్నికల పోలీస్ ప్రత్యేక పరిశీలకులు దీపక్ మిశ్రాలు, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, రిటర్నింగ్ అధికారి అంకిత్ లతో కలిసి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. అంతకు ముందు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్నికలు సజావుగా జరిగేలా కార్యచరణ ప్రణాళిక గురించి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో ఓటర్ల సంఖ్య స్వీప్ కార్యక్రమాలు, ఇప్పటి వరకు రూ. 9 లక్షల 18 వేల 900 సీజ్, విడుదల చేసిన మద్యం, నగదు తదతరాల వివరాలు వెల్లడించారు. పోలింగ్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసి అన్ని విదాల సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈవీఎంల కమిషనింగ్ చేసి పోలింగ్‌కు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. హోమోటింగ్ పోస్టల్ బ్యాలెట్ విధుల్లో ఉన్న ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిషన్స్ సెంటర్లో ఏర్పాటు, ఎన్నికల పోలింగ్ సిబ్బంది వివరాలు శిక్షణ పూర్తి, మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించిన వారిపై 02 ఎఫ్ఐఆర్ నమోదు నిర్వహణ, కంట్రోల్ రూంలో ఎన్నికల సంబంధించిన 457 ఫిర్యాదుల పరిష్కరణ, సి విజిల్ లో వచ్చిన 87 ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు, సువిధ ద్వారా 442 అను మతులు తదితర ఎన్నికల సంబంధ అంశాలపై కలెక్టర్ వివరించారు. ములుగు నియోజకవర్గంలో 98 క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లు, 37 పోలింగ్ లొకేషన్‌లో ఉనా న్నయని, అధిక బలగాలతో ఆయా ప్రాంతాల్లో పోలింగ్ సజావుగా జరుగుటకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అంతకు ముందు జిల్లా కు కేటాయించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్, ఎన్నికల పర్యవేక్షకులు అంజన్ చక్రవర్తి, ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్‌లతో వారు సమావేశమై జిల్లాలో ఎన్నికల నిర్వహణపై చర్చించారు. ముందుగా జిల్లాకు విచ్చేసిన ప్రత్యేక ఎన్నికల సాధారణ, పోలీస్ పరిశీలకులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. వేణు గోపాల్, ఆర్డీఓ కె. సత్యపాల్ రెడ్డి, జిల్లాల ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ములుగులో నాగజ్యోతి ఇంటింటా ప్రచారం

**చాయ్ వాలాగా మారి మద్ధతు కోరిన జ్యోతక్క**

**ములుగు అభివృద్ధి సిఎం కేసిఆర్‌తోనే సాధ్యం**

**నా బలం బలగం మీరే, ఆదరించి గెలిపించండి**

**బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి**

**ములుగు, నవంబర్ 25, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అలాగే ములుగు పట్టణంలోని ప్రధాన రహదారి వెంట దుకాణదారులను, టీ కొట్టు, హోటల్ యజమానులను, ప్రజలను కలిశారు. టీ కొట్టు వద్ద చాయ్ వాలాగా మారి వారి కష్ట సుఖాలను



తెలుసుకొని, మద్ధతు కోరారు. ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆమె ప్రతి ఇంటికి వెళ్లి బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను, మేనిఫెస్టోను వివ రించారు. ఈ సందర్భంగా బడే నాగ జ్యోతి మాట్లాడుతూ సిఎం కేసిఆర్ తోనే ములుగు జిల్లా అభివృద్ధి జరిగిందని, జిల్లా ఏర్పాటుతో ములుగు పట్టణం ఊహించని రీతిలో అభివృద్ధి చెందిందని ఆమె తెలిపారు. ములుగు ప్రజలకు వైద్య సేవలందించేందుకు 300 పడకల ఏరియా ఆసుపత్రిని మంజూరు చేశారని, మెడికల్ కాలేజి మంజూరు చేసి ఈ ప్రాంతం అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసిఆర్ పాటు పడ్డారని అన్నారు. జిల్లా ఏర్పాటు కారణంగా ములుగు ప్రజలకు అన్ని శాఖల ప్రభుత్వ కార్యా లయాలు అందుబాటులోకి వచ్చాయని, భూముల విలువ పెరిగిందని తెలిపారు. గత పాలకులు చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ప్రధానంగా కాంగ్రేస్ పార్టీ నాయకులు ప్రజలకు ఏం చేసిందని ఆమె ప్రశ్నించారు. రైతులకు 24 గంటల ఉచిత కరంటు, రైతు బందు, రైతు బీమా, ఆసరా పెన్షన్‌లు, దివ్యా ంగుల పెన్షన్‌లు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబా రక్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందని తెలిపారు. ప్రజలకు సాగునీటిని అందించేందుకు మిషన్ కాకతీయ ప్రోగ్రాంలో చెరువులు, కుంటలు పూడికతీత, మరమ్మతులు, మిషన్ భగీరథలో ఇంటింటికి రక్షిత నీరు నల్లాల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. దళితులకు దళిత బందు, బీసీలకు బీసీ బందు, గృహలక్ష్మీ తదితర పథకాలు ప్రవేశపెట్టి ప్రజల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసిఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి అయి హ్యాట్రిక్ సాధిస్తారని అన్నారు. బిజెపి, కాంగ్రేస్ నాయకుల మాయమాటలకు మోసపోవద్దని, ఎన్నికల తరువాత అధికారం చేపట్టగానే సిఎం కేసిఆర్ బీమా పథకంలో ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షలు, ఆసరా పెన్షన్‌లు రూ. 5016 లు, దివ్యాంగుల పెన్షన్ రూ. 6016 లు, మహిళలకు రూ. 3 వేలు, రూ. 400 లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని నాగజ్యోతి తెలిపారు. నా బలం బలగం మీరేనని, నేను మీ బిడ్డనేనని, నన్ను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపిస్తే మీకు సేవ చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్, కోగిల మహేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు

**ప్రభాతవార్త- సుబేదారి:**




హనుమకొండ అదాలత్‌లోని పదవ మెజిస్ట్రేట్ కోర్టులో జరిగిన ఓటు వినియోగంపై అవగాహన సదస్సులో కలెక్టర్ సిక్తాపట్నాయక్ పాల్గొని ప్రతి ఒక్కరు ఓటును విధిగా వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ తమ యొక్క హక్కులను కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవ మెజిస్ట్రేట్ జడ్జి బారాసోసియేషన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పిర్యాదుపై స్పందించిన రిటర్నింగ్ అధికారి

**మహబూబాబాద్,నవంబర్25,ప్రభాతవార్త**

సోషల్ మీడియాలో వచ్చిన పిర్యాదుకు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అలివేలు స్పందిస్తూ సిరంశెట్టి చందు కేసముద్రం మండలానికి చెందిన ఇతని ఓటు పార్ట్ నెం.85, అమినాపురం సిరయల్ నెం.304గా నమోదై ఉందని తెలిపారు. అతని ఓటు పిడబ్ల్యూడి కింద మార్క్ అయి ఉందని ఈఐసి జారీచేసిన హోం ఓటింగ్ కింద ఓటు ఇవ్వలేదని సోషల్‌మీడియా ద్వారా తెలిపారరన్నారు. కాని అతను ప్రస్తుతం కేసముద్రంలో నివాసం ఉండడం లేదని మహబూబాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు విచారణలో తేలిందని తెలిపారు. ఇతను హోం ఓటింగ్‌కు ఎలాంటి ధరఖాస్తు చేసుకోలేదని బి.ఎల్.వోలకు ఎలాంటి సమాచారం కూడా ఇవ్వలేదని విచారణలో తెలిసిందన్నారు. దివ్యాంగులు గాని, 80సంవత్సరాలు పైబడిన వారు గాని ఎవరైతే సమాచారం ఇచ్చారో వారికి మాత్రమే హోం ఓటింగ్ కల్పించామన్నారు. ఇట్టి విషయంలో క్రింది అధికారులు ఎవరైనా అలసత్వం వహించినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## జూనియర్ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన

**కేసముద్రం, నవంబర్ 25, ప్రభాతవార్త**



కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, ఎయిడ్స్ నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగించే విధంగా కళాశాల విద్యార్థులకు ముగ్గులు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అవుట్‌రిచ్ వర్కర్ రమాదేవి మాట్లాడుతూ ఏయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల ఎవరు కూడా వివక్ష చూపవద్దన్నారు. హెచ్ఐవి వ్యాప్తిపై ఉన్న అపోహలను ప్రజలు విడనాడాలన్నారు. కొన్ని అజాగ్రత్తల కారణంగా ఈ వైరస్ సోకుతుందని, యువత తప్పుడు మార్గాలను అనుసరించకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యం ప్రజల మధ్యన ఉండే రెడ్యానాయక్‌ను గెలిపించాలి

**నర్సింహులపేట,నవంబర్25, ప్రభాతవార్త**

నిత్యం ప్రజల మధ్య ఉండే రెడ్యానాయక్‌ను గెలిపించాలని సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కాలసాని దామోదర్‌రెడ్డి, సర్పంచ్ వేముల రజితారెడ్డిలు అన్నారు. శనివారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ డోర్నకల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రెడ్యానాయక్ గెలుపుకు కృషిచేయాలని కోరారు. ప్రజాసేవ చేసే నాయకున్ని, అవగాహన ఉన్న నాయకున్ని ఎన్నుకోవాలని, మూడవసారి బిఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ బొల్లం రమేష్‌బాబు, కాలసాని వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ కర్ల నాగన్న, బండి రమేష్, కొండ్రెడ్డి యాకుబ్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

### విన్నూత రీతిలో ఓటుహక్కు ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

__వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త__

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉన్న డివిజన్ ప్రజలకు అండగా తనను నమ్ముకుని ఉన్న వారి కోసం తన సొంత ఖర్చులతో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ముఖ్యంగా తూర్పు నియోజకవర్గంలో ఏ సేవా కార్యక్రమం చేపట్టినా విన్నూత రీతిలో ఆ కార్యక్రమాన్ని పెద్దఎత్తున విజయవంతం చేయడమే కాకుండా ప్రజల హృదయాలను దోచుకునే విధంగా కార్యక్రమాలను రూపొందించడం సూపర్ స్టార్ కృష్ణ ఫ్యాన్స్ జిల్లా ఫ్రెండ్స్ అసోసియేషన్



అధ్యక్షులు గందె కల్పన నవీన్‌కే దక్కుతుంది. ఈ క్రమంలోనే శనివారం బట్టల బజార్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైన ఆలయంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఆహ్వా నిస్తూ ఓటుహక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటింగ్‌లో పాల్గొ నాలనే సదుద్దేశంతో ఆహ్వాన పత్రికకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విన్నూత రీతిలో ఎన్నికల ఆహ్వాన శుభ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో ఆలయ అర్చకులు, మాజీ మార్కెట్ చైర్మన్ టి.రమేష్ బాబు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దయన్న గెలుపును నోట్లకట్టలు అడ్డుకోలేవు..!

### - నోట్లకట్టలు పట్టుకొచ్చిన అమెరికా ఎన్నారైలు..!!
### - ఆరు గ్యారంటీలు నమ్మితే మోసపోతాం
### - పాలకుర్తి రోడ్‌షోలో మంత్రి హరీష్‌రావు

__ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :__

డబ్బులున్నాయని కాంగ్రెసోళ్లకు అహంకారంతో లీడర్లను కొంటారు కానీ ప్రజలను కొనలేరని, దయన్న గెలుపును నోట్లకట్టలు అడ్డుకోలేవని రాష్ట్ర వైద్యశాఖమంత్రి టి.హరీష్‌రావు అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, పాలకుర్తి మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మద్దతుగా రోడ్‌షోలో మంత్రి హరీష్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఆదుకుని తలలో నాలుకలా ఉండే ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలువాలా ఓట్ల ముందట నోట్లకట్టలు పట్టుకొచ్చిన అమెరికా ఎన్నారైలు గెలువాలా అని ప్రజలను ప్రశ్నించారు. కరోనా సమయంలో దయాకర్‌రావు బాధితులకోసం పోరాడాడని, నాతో కొట్లాడి స్పెషల్ కోటాలో మందులు తెచ్చుకుని ప్రజలను కాపాడు కున్నాడని, అలాగే ప్రతీ వాడలో సీసీరోడ్లు, ఇంటింటికి మంచినీళ్లు తెప్పించారన్నారు. దయాకర్‌రావు ప్రత్యర్థి అభ్యర్థి అమెరికాలో విల్లాలు గిఫ్ట్‌గా ఇచ్చి టికెట్లు కొన్నారని కాంగ్రెస్‌వారే అంటు న్నారని ఆరోపించారు. దొడ్డి కొము రయ్య, చాకలి ఐలమ్మ స్ఫూర్తి నిండిన పాలకుర్తి ప్రజల ఆత్మ గౌరవాన్ని ఎవరూ కొనలేరని, డబ్బులు న్నాయని కాంగ్రెస్‌వారికి అహంకారం అలుము కుందని, దాంతో లీడర్లను కొంటారు కానీ ప్రజలను కొనలేరన్నారు. దయాక ర్‌రావు గెలుపును నోట్లకట్టలు





అడ్డుకో లేవని అన్నారు. శుక్ర వారం ప్రియాంకా గాంధీ కాంగ్రెస్ ప్రచారానికి వచ్చింది.. ఆమె సొంత రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌లో 403 నియోజకవర్గాలు ఉంటే కేవలం రెండు మాత్రమే గెలి చిందని, కాంగ్రెస్ అక్కడ ఎన్నికల ఇన్‌చార్జి ప్రియాంక గాంధీ నేనని, ఈమెను సొంత ప్రజలే ఓడించా రని, అలాంటి మనిషి ఇక్కడికి వచ్చి చెపితే ఓట్లు వేస్తామా అన్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటకలో ఐదు గ్యారంటీలు అని చెప్పి ఉన్న గోచీ ఊడపీకారని, వారిని నమ్మితే మోస పోతాంమని, పాపమంటే గోస పడుతామన్నారు. కరెంటు కావాలా... కాంగ్రెస్ కావాల్నా.. కరెంటు కావాలంటే దయాకర్ రావుకు ఓటు వేయాల న్నారు. దయాకర్‌రావు మంచి మనిషి, గుణమున్న వ్యక్తి అని, ఆపద వచ్చినప్పుడు సాయం చేసే వాడని అన్నారు. కాంగ్రెసోళ్ల నోట్ల కట్లతో విమానం దిగంగానే చూసి ఆగమవు తామా దయన్నను గెలిపించి ఆత్మ గౌరవన్నా కాపాడుకుందాం అన్నారు. పాలకుర్తి పవర్‌ఫుల్‌గా ఉండా లంటే దయన్నను గెలిపించా లన్నారు. కాంగ్రెస్ వస్తే కరువు వస్తదని, అదేవిధంగా కాంగ్రెస్ వస్తే రైతుబంధు పోతది, కరెంటు కట్ అయితదని, కాంగ్రెస్ హైకమాండ్ ఢిల్లీలో ఉంటే కేసీఆర్‌కి హైకమాండ్ ప్రజలేనని, మన ఇంటిపార్టీ, మన కేసీఆర్‌ను, దయాకర్‌రావును గెలుపించు కుందామన్నారు.

# కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

### మొదటి పేజి తరువాయి :

డిసెంబర్ 3న జరిగే ఎన్నికల కౌటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆర్ఓలు షేక్ రిజ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాఖడే, కృష్ణవేణిలతో కలిసి ఎన్నికల అధికారులతో కౌటింగ్ ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్ తదితరుల ఎన్నికల అంశాలపై సమీక్షించి సమర్థ నిర్వాహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నర్స ంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఏనుమాముల మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న దృష్ట్యా కౌటింగ్‌నకు సంబంధించి అన్ని విషయాలపై పూర్తి అవగాహన ఉండా లన్నారు. కౌటింగ్ కేంద్రంలో లేఅవుట్ ప్రకారం ఏర్పాట్లు, కమ్యూనికేషన్ ప్లాన్ ఉండాలన్నారు. స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే సిబ్బందికి





గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కౌటింగ్ రూమ్, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, వీడియోగ్రఫీ, పటిష్ట భద్రత చర్యలు, తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. కౌటింగ్ హాల్‌లకు ఎన్నికల ఓట్ల లెక్కింపులో పాల్గొనే ఉద్యోగులకు, ఎలక్షన్ ఏజెంట్లకు వేర్వేరు ఎంట్రీ, ఎగ్జిట్ ఉండాలన్నారు. రెండు వైపులా గార్డులను ఏర్పాటు చేయాల న్నారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి వాహన పార్కింగ్ ఏర్పాటు చేయాలని, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మీడియా కవరేజీ చేయాల్సిన విధానం, మీడియా సెంటర్లలో చేయాల్సిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. కౌటింగ్ కేంద్రం ఎన్నికల నిబంధన మేరకు కౌటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రతా చర్యలు ఉండాలన్నారు. ఈ సమా వేశంలో ఆర్డీఓ వాసుచంద్ర, అడిషనల్ ఆర్ఓ అనీస్ ఉర్ రషీద్, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, ఏఆర్ఓలు, కలెక్టరేట్ పరిపాలనా అధికారి, పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు

__ఐనవోలు,నవంబర్25,ప్రభాతవార్త__



మండలం లోని సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వ హించారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేప`థ్యంతో శనివారం కొండపర్తి, ఒంటి మామిడి పల్లి, వనమాల కనపర్తి,ఐనవోలు గ్రామా ల్లో ఎస్సై నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వ హించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లోవివాదాలు లేకుండా ప్రశాంతంగా ప్రజలు ఓటు హక్కు వినియో గించుకోవాలన్నారు. ఎటువంటి అల్లర్లు సృష్టించినా, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

__నర్సింహులపేట,నవంబర్25,ప్రభాతవార్త__



రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నర్సింహులపేట ఏపిఎం వీరయ్య అన్నారు. శనివారం మండలంలోని ముంగిమడుగు, వంతడపల గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యలక్ష్మి, శ్రీలక్ష్మి కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరైన మద్దతు ధర లభిస్తుందని ఏ గ్రేడ్ రకం ధర రూ.2023 ఇస్తుందని రైతులు ధాన్యంతో పాటు దృవపత్రాలు తీసుకరావాలన్నారు. తేమశాతం లేకుండా ధన్యాన్ని ఆరబెట్టి చెత్తాచెదారం లేకుండా తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సమాఖ్య అధ్యక్షురాలు డొనికేన కొమురమ్మ, దొంతు శోభ, వంతడపల శ్రీలక్ష్మి కొనుగోలుకేంద్రం సభ్యులు మంగమ్మ, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షలు అందజేత

__గంగారం, నవంబర్ 25, ప్రభాతవార్త__

మండలంలోని మామిడిగూడెం గ్రామంలో రామాలయ నిర్మాణం కొరకు ఆలయ చైర్మన్‌గా ఉన్న జనగం రామారావు, సాంబలక్ష్మి దంపతులు రూ.5 లక్షల ను తమ విరాళంగా అందజేసారు. ఈమేరకు ములుగు శివారులోని గట్టమ్మ దేవాలయం వద్ద శనివారం ఆ మెత్తానికి చెందిన చెక్కును రామారావు ఆలయ కమిటీ సభ్యులకు అందజేసారు. రామాలయ నిర్మాణం ఎలాంటి విఘ్నాలు లేకుండా త్వరగా పూర్తి కావాలని కోరుకుంటూ గట్టమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి మామిడిగూడెం గ్రామ ప్రజలు పూర్తిగా తమ సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం కాంతారవు, ఉపసర్పంచ్ జనగం వెంకన్న, కమిటీ సభ్యులు గందర్ల సారయ్య, జనగం సురేష్, గోగు సుధాకర్, జనగం విజయ్ పాల్గొన్నారు.



జనగామ వార్త



# ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

జనగామ టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త :

ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని స్వీప్‌నోడల్ ఆఫీసర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. శనివారం జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని జనగామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్స్ (జిప్స్)లో కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ, సెంట్రల్ బ్యూరో ఆప్ కమ్యునికేషన్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటుహక్కు వినియోగంపై చైతన్య కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు. రాజుల కాలంలో ఓటుహక్కు కేవలం కొన్ని వర్గాలకు మాత్రమే ఉండేదని గుర్తుచేస్తూ ప్రస్తుత అర్హులైన పౌరులందరికి ఓటుహక్కు రాజ్యాంగం ద్వారా కల్పించబడిందని తెలిపారు. 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఏడాదిలో నాలుగుసార్లు ఓటుహక్కు నమోదుకే అవకాశం ఉంటుందన్నారు. ఫీల్డ్ పబ్లిసిటి ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటుహక్కు అని తెలిపారు. యువత ఓటుహక్కుపై అవగాహన కలిగి ఉండి ఓటుహక్కు వినియోగించుకోవాలని, ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనే విధంగా తమతోటి వారిని సైతం చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీపీఆర్వో పి.రాజేంద్రప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.బి.విజయ్ కుమార్‌రెడ్డి విద్యార్థులనుద్దేశించి ఓటు వినియోగం, ప్రాముఖ్యతపై ప్రసంగించారు. అనంతరం




ఓటుహక్కు వినియోగం సమాజంలో యువత పాత్ర నే అంశంపై ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రసంగాలకు బహుమతులు ప్రధానం చేశారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఓటు ప్రాధాన్యతపై కార్యక్రమాలు నిర్వహించి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎ.రాము, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులపై విద్యార్థులకు అవగాహన సదస్సు

జనగామ టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త :

రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల గురించి జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అవగాహన కల్పించారు. జనగామ పట్టణంలోని శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో నేషనల్ లీగల్‌డే/ సం విధాన్ దే సందర్భంగా శనివారం జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ కార్యదర్శి విక్రమ్



విద్యార్థులతో మాట్లాడుతూ రాజ్యాంగం ఎందుకు ఏర్పడింది, రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు ఆర్టికల్ 12 నుంచి 35వరకు ఉన్న హక్కుల గురించి వివరించారు. ఆర్టికల్ 14చట్టం ముందు అందరూ సమానులేనని అదేవిధంగా ఆర్టికల్ 19స్వేచ్ఛ స్వతంత్రపు హక్కు గురించి ముఖ్యంగా ఆర్టికల్ 21(ఏ) విద్యాహక్కు గురించి విద్యార్థులకు వివరించారు. ఆర్టికల్ 24బాల కార్మిక వ్యవస్థ నిషేధం గురించి తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు బాలకార్మికులు ఎక్కడైనా కనిపిస్తే ఒక లెటర్ ద్వారా జిలాన న్యాయసేవా అధికారి సంస్థకు తెలియచేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారి సంస్థ కార్యదర్శి సి.విక్రమ్‌తోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ వినియోగ తేదీని పొడగించాలి

జనగామ, నవంబరు 25 ప్రభాతవార్త :

అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో పోలింగ్ సిబ్బందికి ఇచ్చే పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకోవాలని, పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి గడువు తేదీని పెంచాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు కోరారు. శనివారం పోలింగ్‌కు సంబంధించిన సమస్యల మీద జిల్లా కలెక్టర్‌కు టీఎస్‌యుటీఎఫ్ జిల్లా నాయకత్వం ప్రాతినిధ్యం కలెక్టర్ కార్యాలయం ఏఓ రవీందర్‌కు వినతిపత్రం అందచేశారు. పోస్టల్ బ్యాలెట్‌కొరకు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులలో కొందరికి ఇప్పటికి బ్యాలెట్ పేపర్స్ రానందువల్ల గడువు తేదీని పొడగించాలని 29వ తేదీన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో కూడా ఓటువేసే అవకాశం కల్పించాలని, ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులకు నిబంధనల మేరకు టీఏ, డీఏలు ఇవ్వడంతోపాటు పనిచేసే చోటు నుంచి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు 30కి.మీ.దాటిన సిబ్బందికి అదనంగా కి.మీ.నకు 7.50చొప్పున అందచేయాలని కోరారు. అలాగే 30వ తేదీన పోలింగ్ విధులు పూర్తి చేసుకుని రిసీవింగ్ సెంటర్‌లో పోలింగ్ సామాగ్రి అందచేయడంలో చాలా ఆలస్యం అవుతుంది, కావున మరుసటి రోజు విధులకు వెళ్లడం ఇబ్బందిగా ఉంటుంది



కాబట్టి ఎన్నికల తదుపరి రోజు ప్రత్యేక సెలవుగా ప్రకటించగలరని కలెక్టర్ ప్రాతినిధ్యం చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణం



చిల్పూర్, నవంబరు 25 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం వెంకన్న సన్నిధిలో వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగవైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వ స్వామి వారి వారకళ్యాణంను శనివారం అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా తిలకించారు. కళ్యాణం అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలు వరంగల్ వాస్తవ్యులు మొకాళ్ల సుధాకర్‌రెడ్డి- రజనీ, త్రిపైళ్ల వెంకటేశ్వర్లు-నిర్మల కుటుంబ సభ్యులు పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అవగాహన కార్యక్రమంపై విద్యార్థుల ర్యాలీ

జనగామ టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త :




ఓటు అవగాహన కార్యక్రమంపై జనగామ జిల్లాకేంద్రంలోని శామీర్‌పేట గ్రామంలో తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిప్రియ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఓటు అవగాహన ర్యాలీలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామంలో ఓటు అవగాహన కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ఓటు నోటుకోసం కాదు మా భవితకోసం, కులం, మతం చూసి కాదు మంచి వ్యక్తిత్వం చూసి ఓటు వేయాలని, అందరం ఓటువేద్దాం.. మంచి సమాజాన్ని నిర్మిద్దాం.. మొదలగు నినాదాలతో ప్లకార్డులతో వినూత్నంగా ప్రజలను చైతన్యపరుస్తూ ర్యాలీ నిర్వహించారు.

# కార్పియో వాహనాన్ని ఢీ కొట్టిన ఇసుక లారీ

## ఓ వ్యక్తి మృతి



ఏటూర్‌నాగారం, నవంబర్ 25, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం చెక్ పోస్టు సమీపంలో కార్పియో వాహనాన్ని శనివారం సాయంత్రం ఇసుక లారీ ఢీ కొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళితే ఛత్తీష్‌ఘడ్ రాష్ట్రం, భీజాపూర్ జిల్లా ఆవుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు సిజి 1802014 కార్పియో వాహనంలో మేడారం దర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఏటూర్‌నాగారం చెక్ పోస్టు సమీపంలో కార్పియో వాహనంలోని సుమన్ కరమ్ (23) వాంతులు చేస్తూ తల బయటకు పెట్టడంతో హైదరాబాదుకు ఇసుక లోడుతో వెళ్తున్న ఇసుక లారీ ఎదురుగా వచ్చి ఢీ కొట్టడంతో సుమన్ కరమ్ అక్కడిక్కడే మృతి చెందాడు. కార్పియో వాహనంలోని మిగతా వారంతా క్షేమంగా ఉన్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ జామ్ క్లియర్ చేసి మృతదేహాన్ని సామాజిక వైద్యశాలకు తరలించారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బీఆర్ఎస్ పార్టీకి మావోయిస్టు పార్టీ మద్దతు ఇస్తున్నారనే ప్రచారం అవాస్తవం

## డివిజన్ కమిటి కార్యదర్శి వెంకటేష్

ఏటూర్‌నాగారం, నవంబర్ 25, ప్రభాతవార్త:



ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మావోయిస్టు పార్టీ మద్దతు ఇస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ మావోయిస్టులు చేస్తున్న ప్రచారం బూటకమని, ప్రజలెవరూ నమ్మవద్దని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) జె.ఎం.డబ్ల్యూపి డివిజన్ కమిటి కార్యదర్శి వెంకటేష్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నీళ్ళ, నిధులు, నియామకాల కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణను సాధించుకోవడం జరిగిందని, బీఆర్ఎస్ పార్టీ 2014లో అధికారంలోకి వచ్చిందని, కానీ ఇంత వరకు 10 సంవత్సరాలు గడిచినా ప్రజల కోసం ప్రకటించిన ఏ ఒక్క పథకాన్ని ఆచరణలో పెట్టలేదని పేదల బ్రతుకులలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఎన్నో ఏళ్ల నుండి సాగు చేస్తున్న భూములకు పట్టాలుఅందించలేదని, హరితహారం పేరుతో సాగు చేస్తున్న భూములను స్వాధీనం చేసుకొని మొక్కలు నాటారన్నారు. ఐదవ షెడ్యూల్డ్ పెసా చట్టం అమలు చేయడం లేదు. జీవో నెంబర్ 03 ని ఎత్తివేయడం అంటే నామ మాత్రపు ఉద్యోగాలు కూడా రావని ఈ పాలకులు దోపిడి వర్గాలకు దోచి పెట్టడమే వారి ప్రధాన లక్ష్యమని ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ మావోయిస్టులు ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు ప్రజలలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, మేము ఏ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడం లేదని, బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చామన్నారు. మా పార్టీ పేరు చెప్పుకుంటూ మాపై తప్పుడు ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, మాజీ మావోయిస్టులు వ్యక్తులు ఎవరూ చెప్పినా ప్రజలలో బహిర్గత పరుస్తామని హెచ్చరించారు.

# గల్ఫ్ కార్మికులను మోసం చేసిందే బీజేపీ

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని గల్ఫ్ కార్మికులందరినీ మోసం చేసిందే భారతీయ జనతా పార్టీయని ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ బెహ్రాన్ అధ్యక్షుడు సతీష్ రాధారపు, కార్యదర్శి సుమన్‌లు అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లిన వారిలో కోరుట్ల నియోజకవర్గ వాసులు చాలా ఉన్నారని, గత 9సంవత్సరాల్లో బీజేపీ ప్రభుత్వం అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను మోసం చేశారన్నారు. ముఖ్యమ oత్రి కేసీఆర్, ఎమె ్మల్సీ కవితలు చాలా సందర్భాల్లో కేంద్ర నాయకులను కలిసి కనీస వేతనాలు కల్పించాలని, ఫిలిఫిన్స్ తరహా చట్టాలను తీసుకురావాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు సరైనా ఉపాధి, వ్యవసాయానికి సాగునీరు లేకపోవడంలో గల్ఫ్ దేశాలకు వలసలు పోవడానికి ప్రధాన కారణం కాంగ్రెస్, బీజేపీలేనన్నారు. బీజేపీ ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా బీజేపీ ఎమె ్మల్యే అభ్యర్థి అరవింద్ గల్ఫ్ కుటుంబాల మీద కపట ప్రేమలు చూపుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేసి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు రత్నాకర్, సతీష్, మారుతి, సుభాష్, ప్రహ్లాద కిశోరే, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారానికి ఎంపికైన కవి రవీంద్రాచారి

ఓదెల, ప్రభాత వార్త:



తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ సాంస్కృతిక సంగీత, సాహిత్య, నృత్య సమ్మేళనం - 2023 సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన బ్రహ్మాండ్లపల్లి రవీంద్రాచారి సాహితి రంగంలో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులు, రివార్డులు అందుకున్నం దుకు గాను విశిష్టమైన కృషి చేసినందుకు తెలుగు, వెలుగు వారు డాక్టర్ సి. నారాయణ రెడ్డి జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్ చార్యులు, జాతీయ కన్వీనర్లు శ్రీ డాక్టర్ రంగిశెట్టి రమేష్, బ్రహ్మశ్రీ డాక్టర్ వలబోజు మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 10న బాలోత్సవ్ భవన్ విజయవాడలో జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిధుల చేతలు మీదుగా జాతీయ పురస్కారాన్ని అందజేయనున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు రవీంద్రాచారి కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీకి రాజీనామా చేసిన పట్టణాధ్యక్షుడు శేఖర్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణ బీజేపీ పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్ బీజేపీ పార్టీకి, అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పట్టణాధ్యక్షునిగా కొనసాగుతూ విధి నిర్వహణను సక్రమంగా నిర్వర్తిసు_న్నానని, అసెంబ్లీ ఎన్నికలో పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కనీసం ప్రజాప్రతినిధులను కూడా చూడకుండా చులకన చేస్తున్నాడన్నారు. తమ వార్డుల్లో కనీసం ఉచ్చరించకుండా చేయడం, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్న కార్యకర్తలకు కనీస మర్యాద ఇవ్వకపోవడం నచ్చ లేక రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించానన్నారు.

## చట్టాలపై మహిళలకు అవగాహన

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండల కేంద్రంలో శనివారం మం డల సమైక్య భవనంలో మహిళలకు చట్టాలపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ప్రభుత్వం అమ లు చేస్తున్న పథకాలు చట్టాలు మహిళా సాధికారిక సఖీసేవలపై హెల్ప్ లైన్ నంబర్లతో పాటు మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై చట్టాల ద్వారా న్యాయం పొందే వివరాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో ప్రజలకు ఓటు హక్కుపై వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం తిరుపతి మహిళా సాధికారిక కేంద్ర కోఆర్డినేటర్ దయ అరుణ,ఫైనాన్స్ ఎస్ సంధ్య,అంగన్వాడి కార్యకర్త జ్యోతి లతో పాటు ఈసీ మెంబర్లు వివో లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల ముమ్మర ప్రచారం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ కు మద్ధతుగా శనివారం కాంగ్రెస్ నేతల ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.... మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతు రుణమాఫీ, 108, ఇందిరమ్మ ఇండ్లు లాంటివి ప్రవేశా ఎట్టారు. రేపు మా పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ లను అమలు చేస్తోందని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాధరపు రామ్ చందర్, మాజీ విండో చైర్మన్ శంకర్, నారాయణ, మాజీ సర్పంచులు తాళ్ళపల్లి సమ్మయ్య, పానుగంటి మధుకర్, మాజీ ఉప సర్పంచ్ దుర్గం బిక్షపతిలతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాసరి గెలుపు కోసం విస్తృత ప్రచారం

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గెలుపు కోసం నాయకులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం ఎలిగేడు మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య,మాజీ ఎంపిపి కవ్వంపల్లి లక్ష్మీ దుర్గయ్యలు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. లాలపల్లి,ధూళికట్ట గ్రామాల్లో ఇంటింటికి తిరిగి మరోసారి దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తోడాపటు అందించాలని ఓటర్లను కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రయోజనాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగయ్యే విధంగా పాలన సాగిస్తుందని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బద్దం తిరుపతిరెడ్డి,మారం కొమురయ్యయాదవ్,బసంపల్లి వినోద్ బంగ్లా శ్రీనివాస్,కవ్వంపల్లి సాయి,నాత్యరి పోచయ్య, కవ్వంపల్లి రాజేశం,డింగి రాజు,గీస మహేందర్,మెరుగు రాజు,బత్తిని శ్రీనివాస్‌గౌడ్,దేవ శ్రీనివాస్,ఇరుగురాల ప్రశాంత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రగతి స్కూల్‌లో విద్యార్థులచే ఎన్నికల నిర్వాహణ



రాయికల్, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో అధ్యక్ష, ఉపాధ్యక్ష, క్రీడా కన్వీనర్ పదవులకు ఎన్నికల నిర్వాహణ చేపట్టారు. ఒక్కో విభాగంలో ముగ్గురు విద్యార్థులు పోటీలో ఉన్నారు. ఈ ఎన్నికల నిర్వాహణలో 6నుండి 10వ తరగతి విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకొని, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు కూడా ఎన్నికలపై అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో నో బ్యాక్‌డే సందర్భంగా శనివారం ఎలక్షన్ ప్రక్రియ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ, డైరెక్టర్ నిఖిల్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న బాపురెడ్డి



కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామానికి చెందిన బత్తిని శ్రీకాంత్‌గౌడ్ చిన్న వయసులో ఇటీవల మరణించడంతో, ఆయనకు భార్యతో పాటూ, ఇద్దరు పిల్లలున్నారు. ఆర్థిక భారంతో పిల్లల పోషణ ఇబ్బందిగా మారడంతో పరిస్థితి తెలుసుకున్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి రూ. లక్ష ఆర్థిక సహాయం పిల్లల పేర బ్యాంక్‌లో ఫిక్స్ డిపాజిట్ చేసి, బాండ్ అందించారు.

## వెటర్నరీ కళాశాలను సందర్శించిన కేరళ స్కూల్ విద్యార్థులు



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణ శివారులోని పెద్ద గుండు సమీపంలోని వెటర్నరీ కళాశాలను బ్యాగ్‌లెస్ సందర్భంగా స్థానిక కేరళ హై స్కూల్ విద్యార్థులు సందర్శించారు. కళాశాలలో వైద్యవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో మాట్లాడి, అక్కడ ఉన్న ప్రయోగశాలను పరిశీలించారు. అనంతరం కళాశాల డీన్ మాధవరావు విద్యార్థులకు కళాశాల పరిసరాలను, ప్రయోగాలను, విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఎ.బారీ, ప్రిన్సిపాల్ సెలీనా బారీ, చైర్మెన్ ఎంఎ.హాది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పట్టణంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

భూపాలపల్లిరూరల్, నవంబర్25, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులు, సాయుధ బలగాలు శనివారం సాయంత్రం పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు పారామిలిటరి బలగాలు భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు ఆద్వర్యంలో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గొర్లవీడు, నేరేడుపల్లి గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామని, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. పాత నేరస్తులను ముందు జాగ్రత్త చర్యగా బైండోవర్ చేస్తున్నామని, ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధమని, ప్రతి ఒక్కరు ఓటు వేయాలని కోరారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ఎస్ఐలు శ్రావన్‌కుమార్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



## మద్యం పట్టుకున్న పోలీసులు



భూపాలపల్లి, నవంబర్25, ప్రభాతవార్త

భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాంబుల గడ్డ వద్ద శనివారం అనుమతి లేకుండి నిల్వ ఉంచిన మద్యంను పోలీసులు పట్టుకున్నారు. భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి ఆద్వర్యంలో ఎస్ఐ శ్రావన్‌కుమార్ సిబ్బందితో కలసి బాంబులగడ్డ ప్రాంతంలో ఇండ్లను తనిఖీ చేయగా బండారి కవిత, బండారి నగేష్, శ్రీనివాసులను ముగ్గురు ఇండ్లల్లో 131 కింగ్ ఫిషర్ బీర్లు స్వాదీనం చేసుకోవటం జరిగిందని తెలిపారు. మద్యంను సీజ్ చేసి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థుల ప్రదర్శన



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 25 :

అశ్వాపురం మండలంలో మణుగూరు ఎస్టీ గురుకులం డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రదర్శన నిర్వహించారు. సమాజంలో స్త్రీ ఔనత్యాన్ని చాటిచెప్పే విధంగా కళాశాల నుండి మిట్టగూడెం, కళ్యాణపురం గ్రామాలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జి.స్వప్న కుమారి మాట్లాడుతూ స్త్రీలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. స్త్రీలకు సమాజంలో రక్షణ కల్పించాలని అన్నారు. స్త్రీలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుజాత, ఎన్ఎస్ఎస్ పీవో ఎం.మనీష, ఎన్ఎస్ఎస్ బృంధం, అధ్యాపకలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 25 :

ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని భగత్‌సింగ్ నగర్ గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో పాల్గొని మాట్లాడారు. తొలుత గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి మాట్లాడారు. మణుగూరు పీహెచ్‌సీ నందు టీ హబ్ ద్వారా అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, రామలక్ష్మీ, రమణ, రవి, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీపాట్స్ కమీషనింగ్ ప్రక్రియ పూర్తి

### పినపాకలో 1,98,402 మంది ఓటర్లు.. 244 పోలింగ్ కేంద్రాలు

### పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 25 :

ఈ నెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవీఎంలు, వీవీ పాట్స్‌ల కమీషనింగ్ ప్రక్రియ పూర్తి చేసినట్లు పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. ఆయన శనివారం మణుగూరు కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం వద్ద నిర్వహించిన ఈవీఎం, వీవీ పాట్స్ కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో 1,98,402 మంది ఓటర్లు ఉన్నారని, ఇందుకోసం 244 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది పీవో, ఏపీవో, ఓపీవోలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇటీవల 80 సంవత్సరాలు పైబడిన వయో వృద్దులకు, దివ్యాంగులకు ఇంటి వద్దనే హోం ఓటింగ్ నిర్వహించినట్లు 108 మంది దరఖాస్తులు చేసుకున్నారని వారికి ఇంటి వద్దకు వెళ్లి హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించినట్లు 108 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## 20కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

అశ్వాపురం,నవంబర్25,ప్రభాతవార్త.

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలకు ఆకర్షితులై వలుపార్టీల నుండి శనివారం మనుబోతులపాడు పంచాయతీలోని వేములూరులోని పొడియం నాగేశ్వరరావు గుంపులో పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు సమక్షంలో పార్టీలో చేరారు.పార్టీలో చేరినవారికి రేగా కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలు గడపగడపకూ అందుతున్నాయన్నారు.ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి మరోమారు పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## పినపాకలో 443 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగం




మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 25 :

ఈ నెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శనివారం పినపాక నియోజకవర్గంలో 443 మంది తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు, పీవో, ఓపీవోలు, పోలీసు అధికారులు, మైక్రో అబ్జర్వర్లు కోసం తమ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు మణుగూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాట్లు చేశారు. పినపాక నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగిన పీవో, ఓపీవోలు, మైక్రో అబ్జర్వర్లు, పోలీసు అధికారులు, న్నికల విధులు నిర్వహించే అధికారులతోపాటు ఇతర నియోజకవర్గాలకు చెందిన వారు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 443 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల విభాగం అధికారులు తెలిపారు.

## బాధితులకు సెల్‌ఫోన్లు అందజేత

అశ్వాపురం,నవంబర్25,ప్రభాతవార్త.

మండల పరిధిలోని జగ్గారం బీజీ కొత్తూరు గ్రామాలకు చెందిన ఇద్దరు యువకులు తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు.వారు మీ సేవ కేంద్రంలో సీఈఐఆర్ పోర్టల్‌లో ఆన్‌లైన్ చేయగా ఛేదించిన పోలీసులు శనివారం సీఐ రవీందర్ బాధితులకు సెల్‌ఫోన్లు అందజేశారు.చీ

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు మీ సేవ కేంద్రాలలో సీఈఐఆర్ పోర్టల్‌లో ఆన్‌లైన్ చేసుకోవాలని సూచించారు.



# సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష



మరిపెడ,నవంబర్25,ప్రభాతవార్త
తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు శ్రీరామరక్ష అని డోర్నకల్ బిఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండలంలోని ఎలమంచిలి తండా, ఎల్లంపేట, బాబోజిగూడెం, రాంపురం, చిల్లంచర్ల, తాళ్లఊకల్, ఎంకంపహాడ్ తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు డప్పుచప్పుళ్లతో బానాసంచా పేల్చి స్వాగతం పలికారు. అనంతరం రెడ్యానాయక్ మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలకు ఒకసారి వలసపక్షుల్లా వచ్చిపోయే నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే నాయకుడిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రజల నాడి తెలిసిన నాయకున్ని కాబట్టి ఎవరికి ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున నిలిచిన రామచంద్రునాయక్ నాన్‌లోకల్ అని అతనికి ఓట్లు వేస్తే అడవికి వెన్నెల కాసినట్లే అన్నారు. ప్రజలు ఓట్లు వేసేటప్పుడు తొందరపడకుండా ఆచి తూచి మీకు సేవ చేసిన నాయకునికే ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్, మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూరకుమారి, రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సొసైటి చైర్మన్ చావల యాదగిరిరెడ్డి, వైస్ ఎంపిపి గాదె అశోక్‌రెడ్డి, రామ సహాయం సత్యనారాయణ రెడ్డి, కుడితి మహేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.





## బహిరంగ సభను విజయవంతం చేయాలి





మరిపెడ,నవంబర్25,ప్రభాతవార్త
శాసనసభ ఎన్నికల నేపథ్యంలో డోర్నకల్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి జాటోతు రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈ నెల 27న మున్సిపాలిటి కేంద్రంలో భారీ బహిరంగ సభకు తెలంగాణ టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి వస్తున్నందున నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో లునావత్ రాధ, పెండ్లి రఘువీరారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవినాయక్, అంబరీష, తాజుద్దీన్, కృష్ణ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణులతో జన సంద్రంగా మారిన మానుకోట

-మురళీనాయక్ జోరుకు

శంకర్‌నాయక్ కోటకు బీటలు

మహబూబాబాద్,నవంబర్25,ప్రభాతవార్త
రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో దూసుకపోతున్నారు. ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డుల్లో సిపిఐ నాయకులు అజయ్‌సారధితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తిపాకలో నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మురళీనాయక్ మాట్లాడుతూ.. నెహ్రూసెంటర్ నుండి పత్తిపాక రోడ్డు అందాకారంగా మారిందని గత మూడు సంవత్సరాల నుండి కాలయాపన చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నా బిఆర్ఎస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లిస్తారని అన్నారు. మన అధికారంలోకి రాగానే వెంటనే పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ జనసంద్రాన్ని చూస్తుంటే శంకర్‌నాయక్ కోటకు బీటలు పడడం ఖాయమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాయమాటలకు మోసపోవద్దని రాబోయే ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గత పది సంవత్సరాలు చేయని పనులు ఇప్పుడు ఎలా చేస్తారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పాలనలో విసుగుచెందిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పూర్తిగా ఖాళీ కావడం ఖాయమని జోస్యం చెప్పారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో అనేక అవకతవకలు జరిగాయని ఏ ఒక్క నిరుపేదకు అందలేదని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఇల్లులేని ప్రతి ఒక్కరికి ఇళ్లస్థలం కేటాయించి రూ..5లక్షలు



అందజేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరుగ్యారెంటిలను వెంటనే అమలు చేస్తామని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోతురాజు, నరేష్, చారి, మహిళ నాయకురాళ్లు, సిపిఐ నాయకులు చిందిరాల జ్ఞానేశ్వర్, కుమార్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి రోడ్డుషోకు భారీగా తరలిన ప్రజలు



పెద్దవంగర,నవంబర్25,ప్రభాతవార్త
పాలకుర్తినియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపుకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి మండలకేంద్రంలో జరుగుతున్న రోడ్డుషో, ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిధిగా హరీష్‌రావు వస్తున్న సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అనేక వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండలం నుండి మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి ఆలయ కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, శ్రీరామ్ సుధీర్, యాదగిరిరావు, చిట్యాల సర్పంచ్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, బందు వెంకన్న, చింతల భాస్కర్, సోమారెడ్డి, సునిల్‌రెడ్డి, శేఖర్, శ్రీనివాసరావు, పూర్ణచందర్, రహీమ్, హరీష్, మహేష్, పార్టీశ్రేణులు, యూత్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మనబోయిన అనసూర్య సంతాపసభ

మహబూబాబాద్,నవంబర్25,ప్రభాతవార్త
ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి అనసూర్య మరణం సంఘానికి తీరని లోటని పివోడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ అన్నారు. శనివారం జిల్లా సంఘం కార్యాలయంలో తిరుపతక్క అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాపసభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ అనసూర్య గత కొద్దికాలం నుండి అనారోగ్యానికి గురై అనేక ఆసుపత్రుల్లో వైద్యం చేయించినా కోలుకోలేదన్నారు. అనసూర్య పేద కుటుంబంలో



జన్మించిందని సంఘంలో పూర్తికాలం కార్యకర్తగా పనిచేశారన్నారు. న్యూడెమోక్రసి పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ ప్రజాసమస్యలు పరిష్కరించే ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాలకులకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు చేసిందన్నారు. మద్యపాన నిషేదంకై మహిళలను ఐక్యం చేసి దండుకట్టి పోరాటం చేసిందన్నారు. ఆమె ఆశయాలను కొనసాగించాలని ఝాన్సీ పిలుపునిచ్చారు. ఈ సభలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న, సిపిఐ(ఎం.ఎల్)జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు మంద పద్మ, సోమక్క, ఎస్.కె యాకుబి, ఎం.డి కవిత, అనిత, కల్పన, మునిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ట్రాక్టర్ యూనియన్ కమిటీ



మహబూబాబాద్, నవంబర్25,ప్రభాతవార్త
మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ యూనియన్ కమిటీవారు డిసిసి సభ్యుడు, సీనియర్ నాయకులు కాసం లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్‌లు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరిని కంటికిరెప్పలా కాపాడుకుంటామని వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషిచేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో కను జంపయ్య, పాశం ప్రశాంత్, మూల మహేష్‌రెడ్డి, ఆకుతోట విరేష్, కను ఉపేందర్, ఆలకుంట రవి, బండి శ్రీనివాస్, చీకటి మల్లేష్, వల్లపు రఘుపతి, కృషి, మహేందర్, సదయ్య, బాబురావు, అనిల్‌లు ఉన్నారు.

## 28న జరిగే బీఫార్మసీ రెండవ సెమిస్టర్ పరీక్ష వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబరు 30వ తేదిని దృష్టిలో ఉంచుకుని ఈనెల 28న మంగళవారం జరగాల్సిన బీఫార్మసీ రెండవ సెమిస్టర్ పరీక్షను వాయిదా వేసినట్లు, ఈ పరీక్షను డిసెంబరు 5వ తేది (మంగళవారం) నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ సిహెచ్.రాధిక ఒక ప్రకటనలో తెలిపారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

-మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణలత

మహబూబాబాద్ రూరల్,నవంబర్25,ప్రభాతవార్త
ఈ నెల 30 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ గెలుపు ఖాయమని మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణలత అన్నారు. శనివారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపట్టబోతుందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. నియోజకవర్గంలోని బిఆర్ఎస్, బిజెపిల నుండి అత్యధికంగా కాంగ్రెస్‌లో చేరుతున్నారని నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఎదురులేదన్నారు. ఆరుగ్యారెంటిల పథకాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని అదేవిధంగా నిరుద్యోగులకు జాబ్‌మేళా క్యాలెండర్‌ను ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టడం పట్ల యువత అంతా కాంగ్రెస్‌కు ఓటు వేయడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు.

# ఆర్.కృష్ణయ్య రోడ్ షోను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 25 (ప్రభాతవార్త)

ఈనెల 27న హుజూర్‌నగర్‌లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే రోడ్ షోలో బిసి సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభసభ్యులు ఆర్. కృష్ణయ్య పాల్గొనున్నట్లు బిసి సంక్షేమసంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి మండవ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శనివారం హుజూర్‌నగర్‌లో జరిగే బిసి భవన్ లో జరిగిన బిసి సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఒక్కరు కూడా బిసిలకు టికెట్ ఇవ్వకుండా బిసిలను మోసం చేశారని అన్నారు. జనాభా దామాషా పద్దతిలో కనీసం 50సీట్లు బిసిలకు కేటాయించాల్సి ఉండగా అరకొర సీట్లు ఇచ్చి బిసిలను ఉద్దరిస్తున్నట్లు మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో బిసిలు కన్నెర్ర చేస్తే ఏ పార్టీకి పుట్టగతులు ఉండవన్నారు ఆర్.కృష్ణయ్య రోడ్ షోకు అధిక సంఖ్యలో బిసిలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



బిసి సంఘ నియోజక వర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, గడ్డం అంజియాదవ్, గూడెపు దీవ, బండి నాగేశ్వరరావు, మేకల వెంకటేశ్వర్లు, సైదులు, శ్రీనివాస్, రమణ, కృష్ణ, వెంకటేశ్వర్లు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదిరి ఎన్నికలు

-విద్యార్థులు రాజ్యాంగ విలువలు తెలుసుకోవాలి

-శాంతినగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ

అనంతగిరి (ప్రభాతవార్త):

విద్యార్థులు విద్యార్థి దశలో రాజ్యాంగ విలువలను తెలుసుకోవాలని శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ అన్నారు. శనివారం అనంతగిరి మండలం శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల విధానంపై విద్యార్థులకు మాదిరి ఎన్నికలు నిర్వహించి మాట్లాడారు. మాదిరి ఎన్నికల ద్వారా విద్యార్థులకు ఎన్నికల విధానంపై, ప్రజాస్వామ్యంలో ఓటు విలువపై అవగాహన కలుగుతుందన్నారు. ఇటువంటి కో కరిక్యులర్ కార్యక్రమాలతో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలతో పాటు చదువు పట్ల ఆసక్తి కలుగుతుందన్నారు. కాగా మాదిరి ఎన్నికలో విద్యార్థులే ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులుగా ఎన్నికల సిబ్బందిగా వ్యవహరించి ఓటింగ్ విధానం ఓట్ల లెక్కింపు ఫలితాల వెల్లడి వంటి అంశాలను అవగాహన చేసుకున్నారు. ఎన్నికల అధికారులుగా విద్యార్థులు సమీరా, ఈశ్వర్, మునువర్, ప్రణీత, కావ్యలు వ్యవహరించారు.



ఎన్నికల బరిలో నిలిచిన ఎమ్మెల్యే అభ్యర్థి భార్గవ్, ఎంపీ అభ్యర్థి సురేష్‌లు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ, ఉపాధ్యాయులు వి.సత్యనారాయణ, జయ, ఎం.శ్రీధర్, కె.స్టాలిన్, ఎస్‌కె.బాజీ మియా, ఆర్.విజయలక్ష్మి, వి.శ్రీనివాసరావు, ఏ.వెంకటేశ్వర్లు, ఎం.నరేష్, ఎస్.శ్రీనివాసరావు, బి.రవి, ఆర్.రమేష్, ఎం.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలు, ఆశయాల కోసం కృషి చేయాలి

కోదాడ రూరల్ (ప్రభాతవార్త):



రాజ్యాంగ విలువలు ఆశయాల సాధనం కోసం మేధావులు, అధ్యాపకులు, విద్యార్థులు కృషి చేయాలని ప్రిన్సిపాల్ ఎం.నాగు అన్నారు. శనివారం కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని ప్రిన్సిపాల్ ఎం.నాగు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర పోరాటంలో భాగంగా మునాయిదా కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ రచనకు కృషి చేసి ఉత్తమమైన రాజ్యాంగాన్ని రూపొందించి 1949 సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందన్నారు. రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన రాజ్యాంగం జనవరి 26, 1950న అమల్లోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో పాటు సామాజిక న్యాయం వంటి అవకాశాలు కల్పించిందన్నారు. విద్యార్థులు మన రాజ్యాంగం గొప్పతనాన్ని తెలియజేసి రాజ్యాంగ ఔన్నత్యాన్ని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు సైదమ్మ, ఎస్.ఎమ్.రఫీ, జిఎల్ఎన్ రెడ్డి, బి.రాంబాబు, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉబ్బసం అలర్జీలకు ఆయుర్వేద మందు పంపిణీ

కోదాడ రూరల్ (ప్రభాతవార్త):



ఉబ్బసం అలర్జీలకు కార్తీక పౌర్ణమి సందర్భంగా తయారు చేయబడే ప్రత్యేక ఆయుర్వేద మందును ఆదివారం మున్సిపల్ పరిధిలోని తమ్మరబండ పాలెంలో గల జకోటియ జన ఆయుర్వేద కళా సర్గం ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేయబడుతుందని డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.

# జిల్లా స్థాయి పోటీలలో ఎన్ఆర్ఎస్ విద్యార్థి ప్రతిభ

కోదాడ రూరల్ (ప్రభాతవార్త):

భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతి సందర్భంగా సూర్యాపేటలోని సత్యసాయి సేవా మందిరం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో వ్యాసరచన పోటీలలో కోదాడకు చెందిన ఎన్ఆర్ఎస్ కాలేజ్ విద్యార్థి మంచి ప్రతిభ




కనబరచి మూడవ బహుమతి సాధించినట్లు కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణ లో పచ్చదనం ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలలో తమ కాలేజ్ విద్యార్థి యొక్క గణేష్ ప్రతిభ కనబరిచి మూడవ బహుమతి సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కాలేజ్‌లో జరిగిన కార్యక్రమంలో గణేష్‌ను కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, సెక్రటరీ యేసు నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, పలువురు లెక్చరర్లు అభినందించారు.

# బిఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి..భారీ మెజార్టీతో భాస్కర్‌రావును గెలిపించాలి

-రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

రెడ్డికాలనీ(మిర్యాలగూడ), నవంబర్ 25 (ప్రభాతవార్త)



బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యపడుతుందని రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 20వ వార్డు రెడ్డికాలనీలో బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు చిరుమామిళ్ల వేణుగోపాల్‌రావు, వార్డు ఇంచార్జి అశోక్, రేపాల అనంతరెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పేదల జీవితాల్లో వెలుగు రావాలంటే మరొకసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇంటింటికి చేరవేసిన పేదల పక్షపాతి సిఎం కెసిఆర్ అని కొనియాడారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, సుమతి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండికా క్విజ్ గెలిచిన కోదాడ ద్యార్థులు

కోదాడ రూరల్ (ప్రభాతవార్త):



హైదరాబాద్‌లోని బీ.ఎం బిర్ల ఆడిటోరియంలో శనివారం ఇండికా క్విజ్ పోటీలు జరిగాయి. నెక్సస్ ఆర్గనైషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 70 పాఠశాలలు పాల్గొన్నాయి. తేజ విద్యాలయ కోదాడ 8వ తరగతి విద్యార్థులు నోముల సృజన్ గుప్త, దేవరపల్లి సునందు, వర్ధన్ రెడ్డి 57 పాయింట్లు సాధించి విజేతలుగా నిలువగా హైదరాబాద్ ఆల్ సెయింట్ స్కూల్ విద్యార్థులు 41 పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. పాఠశాల స్థాయి 6వ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థులకు భారత దేశ చరిత్ర, సంస్కృతి, భౌగోళిక స్వరూపం, రాజకీయాలు, క్రీడలు, వాణిజ్య, వ్యాపార రంగాలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన కలిగించేందుకు ఈ క్విజ్‌ను విద్యార్థులకు 2016 నుంచి 5 ప్రధాన నగరాల్లో నిర్వహిస్తున్నారు. విజేతలు ట్రోఫీ, సర్టిఫికెట్లను ఐఎల్ఎస్ఎఫ్ సీఈఓ దేవరాజన్ చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి విద్యార్థులను అభినందించారు.

# వైభవంగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు

మేళ్లచెరువు నవంబర్ 25 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్‌కాలనీలోగల శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, పంచామృత అభిషేకములు, కుంకుమార్చనలు, ఆకాశదీపోత్సవం, కార్తీక దీపారాధనలు, గుడి సేవలు, పల్లకీసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానికంగా ఉన్న అన్ని ఆలయాల్లో కార్తీకదీపోత్సవములు, ఆకాశదీపోత్సవం, కార్తీక దామోదర అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, కొంకపాక రాధా కృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకర్‌శర్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం

గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. మానుకోట కాంగ్రెస్ అభ్యర్థి మురళీనాయక్ గెలుపు కొరకు గూడూరులో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న వ్యాపార సంస్థలకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్‌పార్టీ తుక్కుగూడ సభలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరించారు. ఆటో కార్మికులు, పండ్లు, కూరగాయల దుకాణాలు, టీ స్టాల్స్ నిర్వాహకుల వద్దకు వెళ్లి కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేసి మురళీ నాయక్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్రంలోని బిఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి పాలనపై ధ్వజమెత్తారు. ఈ



కార్యక్రమంలో జిల్లా ప్రచారకమిటీ చైర్మన్ వేం వాసుదేవరెడ్డి, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నూనావత్ రాధ, డాక్టర్ రవీందర్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్‌చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎండి యాకుబ్‌పాషా, సంజయ్‌కుమార్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# కేసముద్రంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



కేసముద్రం, నవంబర్ 25, ప్రభాతవార్త

మానుకోట అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి మురళీనాయక్ గెలుపు కోరుతూ డిసిసి ఉపాధ్యక్షుడు, పిఏసిఎస్ వైస్‌చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కేసముద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అమలు చేయనున్న ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎన్ అశోక్‌స్టాలిన్, ఎంపిటిసి అంబటి లక్ష్మి, ఉపసర్పంచ్ ఆరెద్రపు శ్రీనులతో పాటు సామ సుధాకర్‌రెడ్డి, దాసరి లింగస్వామి, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, లింగాల నేతాజి, జన్ను కట్టయ్య, పోతుల రవి, యార సాగర్, కొనకటి మహేందర్‌రెడ్డి, కరుణాకర్, శరత్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే అణిచివేతలు... పిడి యాక్టులతో ఉక్కు పాదం మోపుతున్నారు

**- ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను సమస్యలపై ప్రశ్నించాలి**

**- పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను సమస్యలపై ప్రశ్నించి నిలదీయాలని పౌర హక్కుల సంఘం తెలంగాణ కరపత్రంను శనివారం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పౌర హక్కుల సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి మాట్లాడుతూ జూన్ 2, 2014లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత సిఎం కెసిఆర్ ఉద్యమం సందర్భంగా యావత్ తెలంగాణ సమాజ ఆకాంక్షలను గత పదేండ్లలో వదిలి పెట్టి నియంతృత్వ, నిర్బంధ విధానాలతో పాలన సాగిస్తూ వచ్చిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దశాబ్ద పాలనలో 1975 నాటి ఎమర్జెన్సీని మించిన అప్రకటిత ఎమర్జెన్సీ అమలు జుస్తూ, ప్రజాస్వామిక విలువలను కాలరాస్తూ, ప్రజలకు అండగా ఉన్న ప్రశ్నించే గొంతుకలైన మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, రచయితలు, ప్రజాస్వామ్యవాదులపై అక్రమ ఉపా కేసును ప్రయోగిస్తూ జైల్లో నిర్బంధిస్తున్నారని అన్నారు. వీటన్నింటిని సమీక్షించుకొని కెసిఆర్ ప్రభుత్వంపై ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు తీర్పు చెప్పాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్, ఉపాధ్యక్షుడు నార వినోద్, సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి రవి, విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాసాని రాజయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ పాల్గొన్నారు.

## పాఠశాల ముందు వైన్‌షాపుకు అనుమతి ఇవ్వద్దు

**-విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం**

గంగాధర,ప్రభాతవార్త..

గత ఇరువై సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న సురభి పాఠశాల ముందు వైన్‌షాపు అనుమతి ఇవ్వద్దంటూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు పాఠశాల యాజమాన్యం చిప్ప వీరేశం తెలిపారు. గంగాధర మండలం మధురానగర్ పరిధిలోని సురభి కాన్వెంటు పాఠశాలకు ఎంట్రెన్సు ముందే వైన్‌షాపుకు అనుమతి ఇవ్వడం విద్యార్థులకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. పాఠశాలకు సమీపంలో వైన్‌షాపు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఈ నెల 17న కలెక్టర్, అబ్కారి అధికారులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగుతులు ఉంటాయని పైగా బాలకలు ఉంటారని మద్యం దుకాణం ఉండడం మూలానా ఇబ్బందిగా మారనుందని అన్నారు. మద్యం దుకాణం స్థల మార్పిడే చేసి పాఠశాలకు దూరంగా ఉంచాలని తల్లితండ్రులనుండి వినతులు పాఠశాలకు అందినట్లు తెలిపారు. పవిత్రకు మారుపేరుగా ఉండే విద్యాసంస్థ ప్రవేశ ద్వారం ముందు మద్యం దుకాణం ఏర్పాటు చేయడం సరియైంది కాదంటూ పలువురు విద్యావంతులు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు సమస్యను గుర్తించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయబోయే మద్యం దుకాణం స్థలం మార్పిడి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో శనివారం బిఆర్ఎస్ నాయకులు మోహన్, చందర్‌తోపాటు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాజ్‌ఠాకూర్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు. బిఆర్ఎస్ పాలన దోపిడీ పాలన అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కెవిపిఎస్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లిలో కోటి సంతకాల సేకరణతో ఛలో ఢిల్లీ డిసెంబర్ 4వ తేదీన ఉంటుందని తెలిపారు. భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపిని తిరిగి అధికారంలోకి రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకో గలమని అన్నారు. అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం కెవిపిఎస్, ప్రజా సంఘాలు, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ రేపు ఉదయం 11గంటలకు జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఈ సంతకాల సేకరణలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మోదుంపల్లి శ్రవణ్, అరికిల్ల రాజ్యలక్ష్మి, కమల, నవీన్, నరహరి తదితరులున్నారు.

## బిజెపిలో చేరిన మల్యాల యువకులు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన యువకులు శనివారం బిజెపి పార్టీ వేములవాడ నియోజక వర్గ అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. మందకృష్ణ పిలుపు మేరకు బిసిని ముఖ్యమంత్రిగా చేస్తామని హామీ ఇవ్వగా, నరేంద్ర మోడీ ఎబిసిడి వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని, అందుకే బిజెపి పార్టీకి మద్దతుగా నగురం తిరుపతి, కట్కూరి రవి, నగురం తిరుపతి, మల్లారపు నాంపల్లి, లక్కె ప్రశాంత్, నేదూరి శ్రీనివాస్, మెరుగు అరవింద్, లక్కె బాబు, లక్కు సాయి, నేదూరి మహేష్ తదితరులు పార్టీలో చేరారు. వీరికి వికాస్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ప్రజలారా రిస్క్ వద్దు, కారునే అదరించండి

## మంత్రి హరీష్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్

కాంగ్రెస్ ఓటువేస్తే లేనికష్టాలు తెచ్చుకోవడమే కాంగ్రెస్‌కు ఓట్లువేసిన కర్నాటక ప్రజలు అగమైనారు 5గ్యారంటీలని మోసం చేశారు అందుకే తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండా లని రిస్క్ వద్దని కారునే గెలిపించాలని మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్‌షోలో మాట్లాడుతూ మహబూ బాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న శంకర్ నాయక్‌ను భారి మెజార్టీతో గెలిపించా లని కోరారు. తెలంగాణ రావడంవల్లనే మానుకోట అన్ని విదాలుగా అబివృద్దిచెందిందని సిద్దిపేటకు దీటుగా ఉందని గులాబి పార్టీలేకుంటే జిల్లా అయ్యేదా, మెడికల్ కాలేజ్, రోడ్లు బాగుఅయ్యేవా, తాగునీరు, సాగునీరు అందేదా 24గంటలకరెంట్ ఉండేదా అందే ప్రజలు అలోచించి ఓటు వెయ్యాలని కోరారు. కాంగ్రెస్ వస్తే 3గంటలకరెంట్అదే బిఆర్ఎస్ వస్తే 24గంటలకరెంట్ ,కర్నాటక రైతులు తలలు పట్టుకున్నారని బిజెపి ఉన్నప్పుడు 9గంటలు ఇస్తే కాంగ్రెస్‌వచ్చి 3గంటలు ఇస్తుం దని అందుకే ప్రజలు రిస్క్‌తీసుకోద్దని కారునే గెలిపించాలని కోరారు. సమైక్యవాదులను తరిమిన చరిత్ర మానుకోటకు ఉందని మరల



సమైక్యవాదులు ఏకమైనారని మోసపోతే గోసపడుతామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రేవంత్‌రెడ్డికి బూతులు తప్ప ఏమి మట్లాడని అందుకే బూతులు మాట్లాడేవారు కావాలా పరిపాలకుడైన కెసిఆర్ కావాలో అలోచించండి రాష్ట్రాన్ని దేశంలో నెంబరు వన్‌గా ఉంచాదని 24గంటలకరెంట్ దేశంలో ఎక్కడైనా ఉందా మిషన్ భగిరథ ఎక్కడైనా ఉందా ఇన్ని మెడికల్ కాలేజీలు ఉన్నాయని ప్రజలను అడగగా లేవులేవుఅని సమాదనం అన్ని రంగాలలో ముందువరుసలో ఉన్న తెలంగాణను ఇంకా అబివృద్ది చేసుకోవడాని మరల బిఆర్ఎస్‌నే దీవించాలని కోరారు. హరీష్‌రావు పూర్తిగా తనదాడిని కాంగ్రెస్‌పై రేవంత్‌రెడ్డి ఉత్తమ కూమంరెడ్డిపై అదే స్థాయిలో కర్నాటకలో కాంగ్రెస్ అరు గ్యారంటీలని చెప్పి మోసం చేసిందని తెలంగాణ ప్రజలను కూడా అమలుగాని అరు గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చెయ్యడంకోసమే ఈవాగ్దానాలని ఈవిషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు, రైతులకు రైతు బంధు వస్తుందని కాంగ్రెసోళ్లు ఎన్నికల కమిషన్ నుకలిసి రైతుబందు ఇవ్వవద్దని చెప్పినా ఎన్నికల కమిషన్ రైతులకు రైతుబందు ఇచ్చు కోమని గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సోమవారం మీఖా తాతో జమ అవుతాయని మీసెల్‌లకు తీరికే ఉండదని రైతులు అనం దంగా ఈరైతు బందు తీసుకోవాలని అన్నారు, మాను కోట పౌరుషాన్ని మరోసారి మీ



ఓట్లరూపంలో చూపించి శంకర్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. ఈరోడ్‌షోలో మంత్రి సత్యవతి రాథోడ్, అభ్యర్థి శంకర్‌నా యక్‌తో పాటు యంపి కవిత మున్సిపల్ చైర్మన్ పాల్యాయి రాంమోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు కౌంటింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## -హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ప్రభాతవార్త -సుబేదారి:

డిసెంబర్ మూడో తేదీన జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు కౌంటింగ్ అధికారులు అప్రమత్తంగా, పూర్తి పారదర్శకంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ కలెక్టరేట్లోని సమావేశపు హాలులో హనుమకొండ జిల్లా పరిధిలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్, కౌంటింగ్ మైక్రో అబ్జర్వర్లకు ఓట్ల లెక్కింపు రోజున నిర్వర్తించాల్సిన బాధ్యతలపై శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. కౌంటింగ్‌కు సంబంధించిన విధి విధానాలను కౌంటింగ్ అధికారులు క్షుణ్ణంగా తెలుసుకొని ఉండా లని, లెక్కింపునకు సంబం ధించిన అంశాలపైన పూర్తి అవ గాహన కలిగి ఉండాలన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో కౌంటింగ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలన్నారు. లెక్కింపు కేంద్రా లలో వెబ్ కాస్టింగ్ ఉంటుందని, సీసీ కెమెరాలు నిఘాలో కౌంటింగ్ ప్రక్రియ సాగుతుంద న్నారు. డిసెంబర్ మూడో తేదీన జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఓట్ల లెక్కింపు క్రమపద్ధతిలో జాగ్రత్తగా జరగాలన్నారు. రౌండ్ల వారిగా ఓట్ల లెక్కింపు జాగ్రత్తగా చేయాలన్నారు. ఫారం 18 గురించి అభ్యర్థులకు రిటర్నింగ్ అధి




కారులు తెలియజేయాలని, ఓట్ల లెక్కింపు రోజున ఫోటో ఐడీ కార్డుల గురించిన సమాచారం వారికి ఇవ్వాలన్నారు .కాగా ఓట్ల లెక్కింపు గురించిన రెండో దఫా శిక్షణ డిసెంబర్ రెండవ తేదీన ఏనుమాముల మార్కెట్ యార్డు వద్ద గేట్ ఒకటి సమీపంలోని కేంద్రం వద్ద ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, పరకాల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్‌హై పాల్గొన్నారు.

# పార్టీ శ్రేణులు మానుకోటకు, మంత్రి గూడూరుకు..

## సమాచారలోపంతో హెలీక్యాప్టర్ ల్యాండ్ అసహనం వ్యక్తం చేసిన మంత్రి హరీష్‌రావు రోడ్డు మార్గాన మానుకోటకు వెళ్లిన మంత్రి

గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త

సమాచారలోపం వల్ల చోటు చేసుకున్న సంఘటన రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును అసహనానికి, ఆగ్రహానికి గురి చేసింది. ఈ సంఘటన శనివారం గూడూరులో జరిగింది. బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మానుకోటతో పాటు గూడూరులో కూడా మంత్రి హరీష్‌రావు రోడ్‌షో కార్యక్రమం ఖరారు చేసారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపి కవిత మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వచ్చారు. హరీష్‌రావు రాక కొరకు గూడూరులో హెలిప్యాడ్ కూడా ఏర్పాటు చేసి సిద్దంగా ఉంచారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల గూడూరులో రోడ్డు షో రద్దు



చేసినట్లు శనివారం ఉదయం వెల్లడించిన స్థానిక నాయకులు మండలం నుండి పార్టీ శ్రేణులను మనుకోటలో నిర్వహించే రోడ్డు షో కార్యక్రమానికి తరలించారు. కాగా ఈ విషయానికి సంబంధించి సమాచార లోపం చోటు చేసుకోవడంతో మాను కోటకు నేరుగా వెళ్లాల్సిన మంత్రి హరీష్‌రావు ప్రయా ణిస్తున్న హెలిక్యాప్టర్ గూడూరులో ల్యాండ్ అయింది. పార్టీ శ్రేణులందరూ మానుకోటకు తరలివెళ్లడంతో హెలిప్యాడ్ వద్ద ఎవరు అందు బాటులో లేని పరిస్థితి ఏర్పడింది. స్థానికంగా అందు బాటులో ఉన్న కొందరు ఆ పార్టీ నాయకులు హుటాహుటిన హెలిప్యాడ్ వద్దకు పరుగెత్తి మంత్రికి అసలు విషయం చెప్పారు. ఈలోగా పోలీస్‌సిబ్బంది కూడా అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలో గూడూరులోనే ఉన్న మానుకోట ఎమ్మెల్యే కుమారుడు కూడా విషయం తెలుసుకొని హెలిప్యాడ్ వద్దకు వెళ్లి మంత్రితో మాట్లాడారు. హెలిక్యాప్టర్ తిరిగి మానుకోటకు టేకాఫ్ కావడానికి అనుమతి కోసం సమయం పడుతుందని తెలుసుకున్న మంత్రి హరీష్‌రావు రోడ్డు మార్గాన మానుకోటకు తరలివెళ్లేందుకు సిద్ధం కాగా ఎమ్మెల్యే కుమారుడి కారులోనే వెళ్లిపోయారు. మొత్తానికి సమాచార లోపంతో అనుకోకుండా జరిగిన ఈ వ్యవహారం స్థానిక పోలీసులను, పార్టీ శ్రేణులను ఉరుకులు పరుగులు పెట్టించింది. నాయకులను ఆందోళనకు గురిచేసింది.



# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

మొదటి పేజి తరువాయి :




శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఎంతో విలువైందన్నారు. ఎన్నికల్లో కోర్టు ఉద్యోగులు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయ వాదులు, తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే సి విజిల్ యాప్ ద్వారా తమ ఫిర్యాదులను తెలియ జేయ వచ్చున్నారు. అదేవిధంగా నూటికి నూరు శాతం ఓటింగ్‌ను పెంచేందుకు మిషన్-29 ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే. రాధాదేవి, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.కృష్ణమూర్తి, మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన జరుగనున్న ఎన్నికల్లో తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయవాదులు ప్రతిజ్ఞ చేశారు.

# రిటర్నింగ్ అధికారి కార్యాలయాలను తనిఖీచేసిన జిల్లా ఎన్నికల అధికారి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారి కార్యాలయాలను, జనగామ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల కమిషనింగ్ జరుగుతున్న సోషల్ వెల్ఫేర్ కాలేజీని శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన స్టేషన్‌ఘన్‌పూర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లను, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)ల కమిషనింగ్ ప్రక్రియను, పంపిణీ కేంద్రాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలలో పోలింగ్ కేంద్రం నంబర్ 120, 121లను తనిఖీచేశారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని తనిఖీ చేసి ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని ఏర్పాట్లను అదనపు కలెక్టర్, రిటర్నింగ్ అధికారి రోహిత్‌సింగ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య మాట్లాడుతూ జనగామ జిల్లాలోని మూడు నియోజక వర్గాలు 098 జనగామ, 100పాలకుర్తి, 099స్టేషన్ ఘన్‌పూర్‌లలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఎన్నికల సంఘం కల్పించిన సదుపాయాల మేరకు దరఖాస్తు చేసుకున్న పోస్టల్ బ్యాలెట్లు, హోం ఓటింగ్, పీడబ్ల్యుడి, 80సంవత్సరాలు పైబడిన వృద్ధుల హోం ఓటింగ్ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు అప్రమత్తత జాగ్రత్తతో విధులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట పాలకుర్తి రిటర్నింగ్ అధికారి రోహిత్‌సింగ్, స్టేషన్‌ఘన్‌పూర్ రిటర్నింగ్ అధికారి రామ్మూర్తి, ఎన్నికల నోడల్ అధికారులు కొండల్‌రెడ్డి, మొగులప్ప, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

